Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| విజయవాడ | సంపుటి : 15 | సంచిక : 116 | శనివారం | ఆగస్టు 8, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 15 | Issue No : 116 | Saturday | 8 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఎయిడెడ్ జూనియర్ కళాశాలల పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అండగా ఉంటాం

» వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

» మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్



ప్రజాభూమిప్రతినిధి, గన్నవరం : రాష్ట్రంలోని ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పార్ట్‌టైమ్, అన్‌ఎయిడెడ్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ భరోసా ఇచ్చారు.

వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని, అవసరమైన అన్ని వేదిక లపై వారి సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. గన్నవరం విమానాశ్రయంలో శుక్రవారం వైయస్ జగన్‌ను ఏపీ ఎయిడెడ్ జూనియర్ కాలేజెస్/పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి తమ దీర్ఘకాలిక సమస్య లను వివరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ అరిగ జోషిరావు వైయస్ జగన్‌కు వినతిపత్రం అందజేసి, తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలోని ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 15 నుంచి 25 సంవత్స రాలుగా అన్‌ఎయిడెడ్ పోస్టుల్లో పార్ట్‌టైమ్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది. పనిచేస్తున్నప్ప టికీ ఇప్పటికీ వారికి సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ ప్రయోజనాలు కల్పించడం లేదని ప్రతినిధులు వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం 1002 విధానంలో కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ చేపట్టే సమయంలో ఇప్పటికే అనేక సంవత్సరాలుగా సేవలందిస్తూ అనుభవం సంపాదిం చిన పార్ట్‌టైమ్, అన్‌ఎయి డెడ్ లెక్చరర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

2 - మిగతా

## మాది బ్రాండ్ ఇమేజ్.. వాళ్ళది బ్యాడ్ ఇమేజ్



**చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం**

» 44 ఏళ్లు వస్తే వయసైపోయినట్టా...?
» చేనేతలకు మేలు చేసేది... అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే
» ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం-అభివృద్ధిలో రాజీపడటం లేదు
» కుటుంబానికి ఇల్లు... రాష్ట్రానికి రాజధాని అవసరం
» జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది... జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
» 12వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
» చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభం
» కుటుంబానికి రూ.25 వేలు చొప్పున 71,536 కుటుంబాలకు రూ. 179 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,చీరాల : బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేతన్న సేవలో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రారంభించారు.

రాష్ట్రంలోని అర్హులైన చేనేత కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందించారు. మొత్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు.

2 లో..



## రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

» పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవం
» ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న అమరావతి పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడలోని నైట్రో పికిల్‌బాల్

- మిగతా 2లో..



## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

» గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు
» ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక
» లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ : హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారి కంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మిన ల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుం దని అధికారులు అంచనా వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

2 లో

## హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి

» వరుదు కల్యాణి » దిశ చట్టాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
» అనిత డమ్మీ హోంమంత్రి అన్న వరుదు కల్యాణి
» జగన్ పై కక్షతోనే దిశ చట్టాన్ని రద్దు చేశారని ఆరోపణ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 'దిశ' చట్టం బిల్లును వెనక్కి తీసుకుంటూ కూటమి ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయంపై స్పందించిన వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి... హోంమంత్రి అనిత ఒక 'డమ్మీ' హోంమంత్రిగా మారారని తీవ్రస్థాయిలో విమర్శిస్తూ, ఆమె తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2లో..

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

» చేనేత రంగానికి రూ.980 కోట్లు విడుదల: మంత్రి తుమ్మల
» పీపుల్స్ ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల
» రైతన్నకు, నేతన్నకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి
» 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామన్న మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం

2 లో..



## పెరిగిన విద్యుత్ డిమాండ్..


» 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కొనుగోలుకు ఏపీ కసరత్తు
» ఏపీలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా ప్రభుత్వ చర్యలు
» వేసవిలో 15,000 మెగావాట్లు దాటిన గరిష్ఠ విద్యుత్ వినియోగం
» బేస్‌లోడ్ స్థిరత్వం కోసం థర్మల్ విద్యుత్‌పై ఆధారపడాలని నిర్ణయం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సుమారు 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్‌ను అదనంగా కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు నానాటికీ పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.గత కొంతకాలంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది.

- మిగతా 2లో..

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

» దీక్షా శిబిరాలపై దాడులు సరికాదు
» రాజకీయ ఉన్మాదానికి ఇది పరాకాష్ఠ
» బొత్స సత్యనారాయణ మండిపాటు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : డీఎస్సీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

2 లో..

## సూచీలకు ఫైనాన్షియల్ షేర్ల బ్రేక్..



» నష్టాల్లో ముగిసిన మార్కెట్లు » సెన్సెక్స్ 455 పాయింట్లు, నిఫ్టీ 65 పాయింట్లు నష్టం » ఫైనాన్షియల్, ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి » ఆటో, ఐటీ రంగాల షేర్లు మార్కెట్‌కు మద్దతు


న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు నష్టాలతో ముగిశాయి. ఫైనాన్షియల్, ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా మార్కెట్ ప్రారంభం నుంచి ఒడిదొడుకులకు లోనైంది. దిగ్గజ ఫైనాన్షియల్ స్టాక్స్‌లో బలహీనత కారణంగా ప్రధాన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి.ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 455.59 పాయింట్లు క్షీణించి 78,499.17 వద్ద స్థిరపడింది. ఇక, నిఫ్టీ 65.35 పాయింట్లు నష్టపోయి 24,570.65 వద్ద ముగిసింది. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను తగ్గించుకోవడంతో మార్కెట్ సెంటిమెంట్ రోజంతా బలహీనంగానే ఉంది.

2 లో

## దేశంలో అత్యుత్తమ జోన్‌గా విశాఖ జోన్..

**రూ.2,493 కోట్ల ఆదాయంతో రికార్డు**

» సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఉత్తమ జోన్‌గా నిలిచిందన్న రైల్వే శాఖ » ఏపీలో ప్రస్తుతం రూ. 54 వేల కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడి
» మరో రూ.71 వేల కోట్ల ప్రాజెక్టులు పైప్‌లైన్‌లో ఉన్నాయన్న రైల్వే శాఖ




ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అతిస్వల్ప కాలంలోనే రికార్డు స్థాయి పురోగతి సాధించి, వార్షికంగా రూ.2,493 కోట్ల రాబడితో దేశంలోనే అత్యుత్తమ జోన్‌గా నిలిచిందని కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూ.54,000 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, మరో రూ.71,000 కోట్ల ప్రాజెక్టులు పైప్‌లైన్‌లో ఉన్నాయని పేర్కొంది. విశాఖ రైల్వే యార్డ్ ఆధునికీకరణ కోసం రూ.300 కోట్లు కేటాయించామని, అందులో భాగంగా 6 కొత్త ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి

2 లో

### మెగా డీఎస్సీ 2025లో రిజర్వేషన్లపై

# వస్తున్న ఆరోపణలు అవాస్తవం

- మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారమే ఎంపికలు
- ప్రతి దశలో పారదర్శకత
- అభ్యర్థుల హారిజాంటల్ రిజర్వేషన్‌ను తప్పుగా అర్థం చేసుకోవద్దు
- -రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా

అమరావతి, మెగా డీఎస్సీ2025 నియామకాలకు సంబంధించి సోషల్ మీడియాలో కొందరు అభ్యర్థులు తమకు రావాల్సిన ఉద్యోగాల ఖాళీని (ఖాళీలను) రిజర్వ్ చేసినా స్పోర్ట్స్ కోటాలో ఆటలు ఆడిన అభ్యర్థులకు కేటాయించడం వల్ల తమకు అన్యాయం జరిగిందంటూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ2025లో మెరిట్, రోస్టర్ విధానం, వర్టికల్ రిజర్వేషన్ నిబంధనలు, ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్‌ను నిర్దేశించిన ఉ.ఓ.టెబి.77 ప్రకారం మాత్రమే ఎంపికలు జరిగాయని తెలిపారు. ఖాళీల అభ్యర్థులకు కల్పించిన హారిజాంటల్ రిజర్వేషన్‌ను సోషల్ మీడియాలో తప్పుగా అర్థం చేసుకుని, ఎంపిక ప్రక్రియపై అపోహలు సృష్టించడం సరికాదని ఆమె పేర్కొన్నారు. క్రీడాకారుల రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాంప్) వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భరణి తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ2025 ద్వారా అర్హత, మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు మరియు రోస్టర్ విధానాన్ని సమన్వయం చేస్తూ చట్టబద్ధంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు వాస్తవాల ఆధారంగా పరిశీలించాలని, మెగా డీఎస్సీ2025 ఎంపిక ప్రక్రియపై అభ్యర్థులు, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

**హారిజాంటల్ రిజర్వేషన్‌పై స్పష్టత**

మెగా డీఎస్సీ2025లో హారిజాంటల్ రిజర్వేషన్‌ను ఉ.ఓ.టెబి.77, తేదీ. 02.08.2023 ప్రకారం అమలు చేశామన్నారు. గతంలో ఉన్నట్లుగా మహిళలు, ఖాళీల, మాజీ సైనికులు, మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్ ప్రత్యేకంగా స్థిర రోస్టర్ పాయింట్లు కేటాయించే విధానాన్ని కాకుండా, అర్హత కలిగిన హారిజాంటల్ రిజర్వేషన్ అభ్యర్థులను వారి సంబంధిత వర్టికల్/కమ్యూనిటీ రోస్టర్‌లోనే సర్దుబాటు చేసే విధానాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఖాళీల అభ్యర్థి ఎంపిక అంటే సాధారణ మెరిట్‌ను పక్కన పెట్టి మరొక అభ్యర్థిని అన్యాయంగా తొలగించడం కాదని, చట్టబద్ధంగా కల్పించిన హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేయడం అని కమిషనర్ స్పష్టం చేశారు. స్పోర్ట్స్ మెగా డీఎస్సీ 2025పై సోషల్ మీడియాలో జరుగుచున్న ప్రచారం అవాస్తవం స్పోర్ట్స్ మెగా డీఎస్సీ2025లో కొందరు అభ్యర్థులు క్రీడా ధ్రువపత్రాలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని శాంప్ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భరణి స్పష్టం చేశారు. అర్హత, క్రీడా మెరిట్, గుర్తింపు పొందిన క్రీడా సంఘాల ధ్రువీకరణ, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే ఎంపికలు జరిగాయని తెలిపారు. పింజారి ఇస్మాయిల్ బాషా, షేక్ అన్వర్ బాషా కేసుల్లో అభ్యర్థుల సమర్పించిన జూడో క్రీడా ధ్రువపత్రాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ జూడో అసోసియేషన్ కార్యదర్శి జారీ చేసిన ఈవీకేఈ-ఎంఎల్ సంబంధిత సంఘం ద్వారా పొందిన జ్యూపినెన్స్ ధ్రువీకరణ, అభ్యర్థుల డిక్లరేషన్లు, గెజిటెడ్ అధికారులచే ధ్రువీకరించిన పత్రాలను పరిశీలించిన అనంతరమే వారి స్పోర్ట్స్ కోటా ఎంపిక జరిగిందని.పింజారి ఇస్మాయిల్ బాషా 2018 నవంబర్‌లో ఎపిజుడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం, షేక్ అన్వర్ బాషా 2022 నవంబర్‌లో ఎపిజుడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో తృతీయ స్థానం సాధించినట్లు సమర్పించిన ధ్రువపత్రాల ఆధారంగా వారి క్రీడా ప్రాధాన్యతను నిర్ధారించడం జరిగిందన్నారు. అప్పట్లో సంబంధిత గుర్తింపు పొందిన క్రీడా సంఘం నుంచి జ్యూపినెన్స్ ధ్రువీకరణ లభించిన నేపథ్యంలోనే ఎంపిక ప్రక్రియ ముందుకు సాగిందన్నారు. క్రీడా ధ్రువ పత్రాల నిజానిజాలను నిర్ధారించే బాధ్యత సంబంధిత గుర్తింపు పొందిన క్రీడా సంఘాలు/ఫెడరేషన్లదేనని, శాంప్ వాటి నుంచి అధికారిక ధ్రువీకరణ పొందిన అనంతరమే తదుపరి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. కేవలం సోషల్ మీడియా ఆరోపణల ఆధారంగా ఏ సర్టిఫికెట్‌ను నకిలీదని నిర్ధారించలేమని, నిర్ధారించబడిన విశ్వసనీయ ఆధారాలు, అధికారిక ధ్రువీకరణలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నిబంధనల ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని ఆమె తెలిపారు.

**ఆడియో వ్యవహారంపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు:** స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలకు సంబంధించి అనుమానాస్పద ఆడియో సంభాషణ వెలుగులోకి వచ్చిన వెంటనే,శాంప్ స్పందించిందని ఆమె తెలిపారు. తేదీ. 25.07.2025న విజయవాడ పోలీస్ కమిషనర్‌కు, అనంతరం తేదీ. 28.07.2025న బాపట్ల జిల్లా పోలీస్ కమిషనర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసి దర్యాప్తు కోరినట్లు తెలిపారు. శాంప్ ఫిర్యాదు మేరకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు ఈఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు అనంతరం సంబంధిత నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారని ఆమె వెల్లడించారు.అందువల్ల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని, ఆధారరహిత ఆరోపణలను పరిగణించాలని, స్పోర్ట్స్ మెగా డీఎస్సీ2025లో ప్రతి నిర్ణయం ధ్రువీకరించిన వాస్తవాలు, సంబంధిత క్రీడా సంఘాల అధికారిక నిర్ధారణలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నిబంధనల మేరకే తీసుకున్నామని శ్రీమతి భరణి స్పష్టం చేశారు. నిజమైన క్రీడాకారులకు న్యాయం చేయడం, నకిలీ ధ్రువపత్రాలను తావులేకుండా చూడడం, నియామక ప్రక్రియలో పారదర్శకతను కాపాడటం.శాంప్ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ బదిలీకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఆ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గద్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గద్వాల్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

## సూచీలకు ఫైనాన్షియల్ షేర్ల బ్రేక్..

ముఖ్యంగా నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు అత్యధికంగా నష్టపోయి మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. నిఫ్టీ షేర్లలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్ టాప్ లూజర్లుగా నిలిచాయి. అయితే, ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ బ్రాడర్ మార్కెట్ కొంతమేర తట్టుకుని నిలబడింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.22 శాతం లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.05 శాతం స్వల్పంగా నష్టపోయింది. రంగాల వారీగా చూస్తే.. ఆటో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) షేర్లు మార్కెట్‌కు కొంత మద్దతునిచ్చాయి. నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఐటీ సూచీలు ప్రధాన రంగాల్లో టాప్ గెయినర్లుగా నిలిచి, సూచీల నష్టాలను కొంతవరకు పరిమితం చేశాయి.

## దేశంలో అత్యుత్తమ జోన్‌గా విశాఖ జోన్..

రానున్నాయని స్పష్టం చేసింది.అలాగే గుంతకల్-బళ్లారి నాలుగు లైన్ల విస్తరణకు రూ.1,205 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. రైల్ భద్రత కోసం 100 ఇంజన్లలో 'కవచ్' వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపింది. ఏపీ వ్యాప్తంగా 300కు పైగా ఆర్ఓబీ, ఆర్‌యూబీల నిర్మాణం, అమృత్ భారత్ కింద 70కి పైగా స్టేషన్ల అభివృద్ధి, విజయవాడలో స్లీపింగ్ పాడ్స్, రాజోలే గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లతో రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను వేగంగా ఆధునీకరిస్తున్నట్లు వివరించింది.

### మాది బ్రాండ్ ఇమేజ్...

# వాళ్లది బ్యాడ్ ఇమేజ్

అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని అడ్డుకునేలా జరుగుతున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని... ప్రజలు కూడా కుట్రలు పన్నే వారి నైజాన్ని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకునేలా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మరపురాని రోజుగా ఉండాలనే నేతన్న సేవలో... పథకాన్ని ప్రారంభించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు... చెప్పని వాటినీ అమలు చేస్తున్నామనడానికి నేతన్న సేవలో పథకమే నిదర్శనం. చేనేత కేవలం ఒక వృత్తే కాదు... భారతీయ సంస్కృతికి ప్రతీక. దేశం గర్వించే కళ చేనేత. మన రాష్ట్రం అనేక చేనేత కళలకు నిలయం. అలాంటి వర్గానికి ఆసరాగా ఉంటున్నాం. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడన, శ్రీకాళహస్తి, నరసాపురం... ఇలా రాష్ట్రంలో అనేక చేనేత ఉత్పత్తులు విశిష్ట గుర్తింపు పొందాయి. 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నేతన్న సేవ పథకమే కాదు... ఇప్పటికే నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కలుగుతోంది. చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నాం. 85 వేల మంది చేనేతలకు ఫించన్‌గా రూ.4 వేల చొప్పున నెలకు రూ.35 కోట్లు ఇస్తున్నాం. రూ.420 కోట్లు ఏడాదికి ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు ఇచ్చాం. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం పొందాం. హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమంతో నేత కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు వచ్చాయి. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా వస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సస్టైన్ టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది."అని సీఎం చంద్రబాబు అన్నారు.

**బీసీలకు అండగా...** "బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం పని చేయడంతో పాటు... రక్షణ కల్పించేందుకు చట్టం చేస్తున్నాం. దీని కోసం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైంది. ఇక బీసీల సంక్షేమంలో భాగంగా వివిధ వర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇచ్చాం. పద్మశాలి మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు బీసీలకు 3 కిలో వాట్లకు అదనంగా రూ.20 వేలు




సబ్సిడీ ఇస్తున్నాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల చొప్పున యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నాం. అభివృద్ధితో పాటు సంక్షేమం, సుపరిపాలనను అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పేదలు భోజనానికి ఇబ్బందులు పడకుండా రూ.5 అన్నా క్యాంటీన్లో భోజనం అందిస్తున్నాం. కొందరు వ్యక్తులు దీనికి అడ్డం పడి అన్నా క్యాంటీన్లను ఎత్తేశారు. విద్య అందరికీ అందాలన్న లక్ష్యంతో తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ.. వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నాం. సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా శ్రద్ధ పెడుతున్నాం. గత పాలనలో రోడ్లన్నీ గుంతలే. మన రాష్ట్రాన్ని చూసి ఎగతాళి చేశారు... ఇప్పుడు రోడ్లకు మరమ్మత్తులు చేశాం. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాం... రూ. 12 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయి. యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నాం... అభివృద్ధి-ఉపాధి కల్పించేలా పారిశ్రామికాభివృద్ధి చేస్తున్నాం. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు కూడా రాష్ట్రంలో నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గత పాలకుల నిర్వాకం వల్ల ఆర్థిక ఇబ్బందులున్నా... గడచిన 2 ఏళ్లల్లో పేదలను ఆదుకునేందుకు రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమం చేశాం. అభివృద్ధి కోసం 2 ఏళ్లలో రూ.1.34 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రోడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**కుటుంబానికి ఇల్లు... రాష్ట్రానికి రాజధాని :** "గత పాలనలో రాజధాని లేకుండా చేశారు... రాష్ట్రం పేరు చెబితే ఇతర ప్రాంతాల్లో చులకన అయ్యేలా చేశారు. అద్భుతమైన నగరం ఉండాలనే అమరావతిని నిర్మిస్తున్నాం. రాజధానిపై గత పాలకులు నాలుక మడతపెట్టారు. మూడు ముక్కలాట ఆడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. దేశంలో ఏ రాష్ట్రమైనా తమ రాజధాని నగరాలను ఘనంగా చెప్పుకుంటున్నాయి. గత పాలనలో రాజధానే లేకుండా పోయింది. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. ఆగస్టు 13 తేదీన రాజధానిలోని ప్రధాన రాజమార్గం సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభం అవుతుంది. వేగంగా జరుగుతున్న పనులు చూసి రాజధానిపై మళ్లీ కుట్రలు పన్నుతున్నారు. మావిగన్, వాటికన్ అంటూ ఏవోవో చెబుతున్నారు. మళ్లీ మూడు ముక్కలాట కావాలా...? రాజధానిని విధ్వంసం చేసుకుందామా..? కుటుంబానికి ఇల్లు, రాష్ట్రానికి రాజధాని అవసరం. గత ప్రభుత్వం రాష్ట్ర పరువును తీసేసింది. ఇమేజ్ ను దారుణంగా దెబ్బతీసింది. కూటమి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమల్ని ఏర్పాటు చేయిస్తున్నాం. వాళ్లది బ్యాడ్ ఇమేజ్... మాది బ్రాండ్ ఇమేజ్. కోర్టు కేసులు వేసి ఆపాలనుకున్నా మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఏడాదిన్నర తర్వాత ఇప్పుడు మళ్లీ పేపర్ లీక్ అంటూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారు. కోర్టు చీవాట్లు పెట్టినా... మళ్లీ ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తూ ప్రజలను వేధిస్తున్నారు. జెన్-జీ యువత అభివృద్ధిని కోరుకుంటోంది. కానీ కొందరు గొడ్డలి జనరేషన్ కు చెందిన వారు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. వీళ్లది గొడ్డలి జె. అభివృద్ధిని అడ్డుకునేలా చేసే ఆరాచకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కఠిన చర్యలకు వెనుకాడం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కుట్రలను గమనించాలి... కుట్రదారులను దూరంపెట్టాలి :** "గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను నేరాలు, ఘోరాలు చేసే వ్యక్తుల్ని ప్రోత్సహిస్తూ కొందరు అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. యాక్సిడెంట్ చేస్తే గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి... కానీ ఆధారాలు తారుమారు చేసేసి, వ్యక్తులను మార్చేసి కుట్రలు చేసి కేసు మాఫీ చేసేందుకు ప్రయత్నించారు. 44 ఏళ్ల వ్యక్తి చనిపోతే ఇబ్బందేమిటని మాట్లాడారు. ఇదెక్కడి విధ్వంసం... ఇలాంటి వారిని ఏమనాలి..? పరామర్శల కోసం గంటల పాటు రోడ్లను నిర్బంధించి వెకిలి చేష్టలు చేస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడే మహిళా పోలీసు అధికారుల విషయంలోనూ అసభ్యంగా ప్రవర్తించారు. మహిళా పోలీసుల అధికారులను కూడా గొడ్డలి గ్యాంగ్ వేధిస్తోంది. పొగాకు రైతులను పలకరించేందుకు వెళ్లి అక్కడ అరాచకం సృష్టించారు. రౌడీయిజం చేస్తూ రప్పా రప్పా అంటూ రోడ్డుపైకి వచ్చి అడ్డం పడుతున్నారు. బ్రాందీ షాపుల్లో మద్యం తాగి బట్టలు విప్పి అరాచకం సృష్టిస్తున్నారు. గంజాయి బ్యాచ్ అంతా పొగాకు నాశనం చేశారు. రైతులు అవేదన వారికి పట్టదం లేదు. ఓ దుకాణాన్ని కూడా ధ్వంసం చేశారు. ఓ వ్యక్తి వీళ్ల కుమ్ములాటలో గాయపడి ఆస్పత్రిలో చనిపోయారు. సభ్యతగా వ్యవహరించాల్సిన కొన్ని రాజకీయ పార్టీలు అసభ్యంగా, బాధ్యతా రాహిత్యంతో ప్రవర్తిస్తున్నాయి. గత పాలనలో అంతా అరాచకం రాజ్యం ఏలింది. ఇప్పుడు ప్రజలకు ఆ పరిస్థితి లేదు. కుట్రలను ప్రజలు గమనించాలి... కుట్రదారులను దూరం పెట్టాలి. ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలి."అని సీఎం చంద్రబాబు కోరారు.

**మినీ ముంబై చీరాలకు పూర్వవైభవం తెస్తాం :** "చీరాల పేరు వింటేనే ఇక్కడి నేతన్నల నైపుణ్యం గుర్తుకు వస్తుంది. చీరాల పట్టు, కాటన్ చీరలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. చీరాల ఖర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు భారీగా ఎగుమతి అయ్యేవి. చేనేత ఉత్పత్తుల్లో ఒకప్పుడు 'మినీ ముంబై'గా పేరొందిన చీరాలకు పూర్వ వైభవం తెస్తాం. పర్యాటకుల్ని ఆకట్టుకునేలా సూర్యలంక, బాపట్ల, చీరాల సముద్ర తీర ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నాం. రూ. 97 కోట్ల స్వదేశ్ దర్శన్ నిధులతో సూర్యలంక నుంచి చీరాల వరకు పర్యాటక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. తన ప్రసంగం అనంతరం బాపట్ల జిల్లాలో వివిధ శాఖలకు చెందిన అధికారుల పని తీరుపై తన వద్దనున్న నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. చక్కగా పని చేసిన వారిని ప్రజలు అభినందించాలని సూచించారు. సంతృప్తికరంగా పని చేయని అధికారులను పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు సందర్శించారు. సీబీఎన్ జీవిత చరిత్రను ఆవిష్కరించారు మహిళ అనే యువతి 40 పెన్సిళ్లతో రూపొందించిన మైక్రో ఆర్ట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. బాపట్ల, సూర్యలంక సహా జిల్లాలోని వివిధ బీచ్ ల సమాచారాన్ని ప్రజలకు అందించేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల వెబ్ సైట్, హ్యాండ్ బుక్ ను సీఎం విడుదల చేశారు. బాపట్ల లీప్స్ పేరుతో వివిధ రంగాల్లో యువతకు అందించే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేనేత రంగ అభివృద్ధికి సంబంధించి ఫ్లాప్ ఇండియా సహా నాలుగు సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# పెరిగిన విద్యుత్ డిమాండ్..

ముఖ్యంగా వేసవి కాలంలో శీతలీకరణ ఉపకరణాల వాడకం అధికం కావడంతో గరిష్ఠ డిమాండ్ 15,000 మెగావాట్లు దాటింది. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా ఉండేందుకు ఏపీజెన్‌కో ఆధ్వర్యంలోని థర్మల్ ప్లాంట్లలో ఉత్పత్తిని పెంచడంతో పాటు ఓపెన్ మార్కెట్ నుంచి కూడా విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రానికి ఏపీపీడీసీఎల్ వంటి సంస్థలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా థర్మల్ విద్యుత్ అందుతోంది. అయినప్పటికీ పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అదనపు కొనుగోళ్లు తప్పనిసరిగా మారాయి. విద్యుత్ కేంద్రాలకు బొగ్గు నిల్వల కొరత లేకుండా చూడటం, సరసమైన ధరలకే విద్యుత్ సేకరించడంపై ఇంధన శాఖ అధికారులు దృష్టి సారించారు.పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యాన్ని పెంచుతున్నప్పటికీ, నిరంతరాయ విద్యుత్ సరఫరాలో స్థిరత్వం (బేస్‌లోడ్) కోసం థర్మల్ విద్యుత్‌పై ఆధారపడటం ఎంతో కీలకమని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అదనపు థర్మల్ విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది.



## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారతీయ సంస్కృతికి, వారసత్వానికి చేనేత ప్రతీక అని, గద్వాల, పోచంపల్లి, నారాయణపేట వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమాన ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి తెలిపారు. చేనేత రంగానికి ఇప్పటివరకు రూ.980 కోట్లు విడుదల చేశామని, అందులో చేనేత రుణమాఫీ కింద రూ.49.27 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. 'నేతన్న భరోసా' ద్వారా ఏడాదికి రూ.18,000 ఆర్థిక సాయం, 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జియో ట్యాగింగ్‌తో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ఐఐహెచ్‌టీ ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తామని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### ప్రజాస్వామ్యాన్ని

# ఖూనీ చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలోని దీక్షా శిబిరంపై దాడి చేసి టెంట్లు ధ్వంసం చేయడం, కార్యకర్తలు, మహిళలపై రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేయడం రాజకీయ ఉన్మాదానికి పరాకాష్ట అని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షా శిబిరం టెంట్‌పై మూత్ర విసర్జన చేయడం, మల్లాది విష్ణును వ్యాన్‌లో తరలిస్తుండగా జెండా కర్రతో దాడికి తెగబడటం రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు అద్దం పడుతోందన్నారు. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే బాధితులైన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం విచారకరమని బొత్స విమర్శించారు. డీఎస్సీ నియామకాల అక్రమాలపై ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించాలని, ఈ దందాకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాడులను చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ఎంతగా



అణచివేయాలని చూసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగేది లేదని బొత్స స్పష్టం చేశారు.

### ఎయిడెడ్ జూనియర్ కళాశాలల పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అండగా ఉంటాం

వారి సర్వీస్, అర్హతలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన వెయిటేజీ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్ట్‌టైమ్, అన్‌ఎయిడెడ్ సిబ్బందికి మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగుల సర్వీస్, విద్యార్హతలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని వారి రెగ్యులరైజేషన్‌కు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.అసోసియేషన్ ప్రతినిధుల సమస్యలు, డిమాండ్లను సావధానంగా విన్న వైయస్ జగన్, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పార్ట్‌టైమ్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు.

### రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే లక్ష్యం

కేఫ్ వేదికగా ఈ నెల 9వ తేదీ వరకు ఈ లీగ్ పోటీలు జరుగనున్నాయి. రాష్ట్రంలో పికిల్‌బాల్ క్రీడ అభివృద్ధికి ఈ లీగ్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, పికిల్‌బాల్ వంటి నూతన క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రాయుడు, శాప్ చైర్మన్ రవి నాయుడు, సినీహీరో సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### హోంమంత్రి అనిత రాజీనామా

# చేయాలి

మాజీ సీఎం జగన్ పై ఉన్న కక్షతోనే దిశ చట్టాన్ని రద్దు చేశారని ఆరోపించారు. మహిళలకు రక్షణగా నిలిచే దిశ చట్టాన్ని రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని కళ్యాణి డిమాండ్ చేశారు. కావాలంటే చట్టం పేరు మార్చినా తమకు అభ్యంతరం లేదని, కానీ మహిళా రక్షణ కోసం ఆ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరారు.

# ప్రజల నుంచి సమస్యలు విని పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే

## జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో పిజిఆర్ ఎస్ కార్యక్రమం

జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట పట్టణంలోని తాతయ్య కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా ఆలకించి తగు పరిష్కారానికి హామీ ఇచ్చారు.మృతుని కుటుంబానికి భరోసాజగ్గయ్యపేట పట్టణం విలియంపేటకు చెందిన చింతా సుధాకర్, జగ్గయ్యపేట మున్సిపాలిటీలో ఉద్యోగం చేస్తూ అనారోగ్యంతో మృతి చెందారు. అనంతరం ఆ ఉద్యోగాన్ని ఆయన భార్యకు కేటాయించే ప్రక్రియ పూర్తయ్యే లోపే, ఐదు నెలల వ్యవధిలోనే ఆమె కూడా మృతి చెందడంతో ముగ్గురు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో మిగిలారు. వార్డు ప్రముఖులు మాజీ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, బాధ్యత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే రాజగోపాల్ ని కలిసి తమ పరిస్థితి నీ వివరిం చారు.ముగ్గురు పిల్లల్లో పెద్ద అమ్మాయికి ఉద్యోగం ఇప్పించే దిశగా ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆప్కాస్ నిబంధనల వల్ల ఒక ఉద్యోగిని తొలగించి మరొకరిని నియమించడం సాధ్యం కావడం లేదని, అయినప్పటికీ ఏదో ఒక విధంగా ఉన్నతాధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఇతర ప్రజా సమస్యలపై స్పందనకరెంట్ బిల్లు అధికంగా వస్తోందని, తన ఇంట్లో ఒక ఫ్యాను మాత్రమే ఉందని ఒక మహిళ ఫిర్యాదు



చేయగా, ఆమె సమస్యను వివరంగా తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న ఒక వ్యక్తికి అది మంజూరు కాకముందే, తిరిగి రూ.10 లక్షల వరకు చికిత్స ఖర్చులు కావాల్సి రావడంతో ఈ విషయాన్ని సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.మున్సిపల్, హౌసింగ్, తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించిన పలు సమస్యలపై కూడా ఫిర్యాదులు రాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.




# కూటమి ప్రభుత్వం అంటే స్కాముల ప్రభుత్వం

### మెగా డీఎస్సీ నియామకా ల లో అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి
### వైసిపి దీక్షా శిబిరంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

కూటమి ప్రభుత్వం అంటే స్కాముల ప్రభుత్వం అని మెగా డీఎస్సీ నియామకాలపై తక్షణం సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నేతలు డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీ నియామకాలలో జరిగిన ఆరోపణలు, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట పట్టణంలోరెండో రోజు రిలే నిరాహార దీక్షను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమం పెనుగంచి ప్రోలు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు.శుక్రవారంరిలే నిరాహార దీక్షలో మార్కాపూడి గాంధీ,కన్నమాల శ్యామల్,పొన్నం కోటే శ్వరరావు,బత్తుల రామారావు,గుడిమెట్ల శంకర్,మెండెం రామారావు,దామాల శిరీష,షేక్ దుదాబి, బత్తుల నవీన్ ,నల్లబోతుల వెంకటేష్, కోలా రామారావు,తమ్మిశెట్టి సోమయ్య,నరాల మధుసూ దన్ రెడ్డి,మురికిపూడి మాస్,జక్కులూరి దేవదాస్,జక్కులూరి తిరుమలరావు,వల్లంకొండ కోటేశ్వరరావు, జక్కులూరి వెంకట్రావు,గూడ సంజీవ్,భూక్యా బాలాజీ నాయక్,పెనుకొండ వెంకటేష్,మణిగ ప్రభాకర్ బండి కోటేశ్వరరావు,జక్కులూరి వంశీ,గొర్రెపాటి ప్రవీణ్,రేడపొంగు వెంకటేశ్ లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టకుండా ప్రజల దృష్టిని మరల్చే విధంగా డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. మెగా డీఎస్సీపై వచ్చిన ఆరోపణలను నిష్పాక్షికంగా విచారించి, నిజానిజాలను వెలికితీసేందుకు సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా పారదర్శక చర్యలు తీసుకోవాలని కోరారు. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ప్రతి అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.





# ఘనంగా ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

### బీచ్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు & తల్లులతో చైతన్య ర్యాలీ

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహించిన 'తల్లిపాల వారోత్సవాలు' బందరు మండలం, తాళ్ళపాలెం సెక్టార్ పరిధిలో అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి. వారోత్సవాల ముగింపు రోజున తాళ్ళపాలెం సెక్టారు పరిధిలోని బీచ్ ఏరియా అంగన్వాడీ కేంద్రం నందు ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి. క్రిష్ణకుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న తల్లులకు తల్లిపాల విశిష్టత మరియు ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని, నవజాత శిశువు శారీరక, మానసిక వికాసానికి, వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో కీలకమని వివరించారు. అనంతరం తల్లులు, సిబ్బందితో కలిసి గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు & సిబ్బంది:బి. క్రిష్ణకుమారి (సూపర్ వైజర్ - ఐసీడీఎస్)కె. కల్పన (స్కూల్ హెచ్.ఎమ్ - H.M)పి. పెద్దింట్లుమ్మ (M.S.K)డి. సుధారాణి (A.N.M)అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక తల్లులు పాల్గొన్నారు.

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 250 మందికి యూనిఫారలు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవా కార్యక్రమాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మచిలీపట్నం లేడి యాంప్తుల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో 250 మందికి లక్ష రూపాయలు ఖరీదు చేసే ఉచిత యూనిఫార్మ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో గల ఏకైక మహిళ బాలికల కళాశాలలో గత 20 సంవత్సరాల నుండి తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా తల్లి తండ్రి లేని విద్యార్థినిలకు సింగిల్ పేరెంటు ఉన్న విద్యార్థులకు ప్రాముఖ్యత ఇస్తూ సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సుదూర ప్రాంతంలో ఉన్న తమ సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారని బాలాజీ తెలియజేశారు. అగ్ని ప్రమాద బాధితులకు, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వడంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి 15 డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, కొల్లు జ్ఞాన సాయి, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హరినాథ్ బాబు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ



రైతులతో మాట్లాడుతూ;ప్రస్తుత వాతావరణమునకు తగ్గట్లుగా ప్రత్యామ్నాయ పంటలపై పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 48 లక్షల మంది రైతుల కుటుంబాలకు 9000 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని,, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, సాధారణ పంటలే కాకుండా, పామాయిల్ తోటలకు ఆర్థిక ప్రోత్సాహం, అంతర పంట ద్వారా అదనపు ఆదాయం, సాంకేతిక యాంత్రిక సామాగ్రి అందచేయడం, డ్రోన్స్ పంపిణీ ద్వారా ఖర్చులో ఆదా ద్వారా రైతులు ఆర్థిక ప్రయోజనాలు, నీటి లభ్యత సంబంధించి రైతులకు వివరించిన AMC చైర్మన్ వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా రైతులకు పంచ సూత్రాల కరపత్రాలను రైతులకు అందించారు. .PMDS కిట్ల ఉపయోగములును, యుద్ధ వాతావరణం వలన రసాయనిక ఎరువులును మితంగా వినియోగించుకోవాలని అవసరాన్ని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ హెబ్సిబా రాణి, నీటి సంఘాల అధ్యక్షులు, వేములపల్లి పిచ్చేశ్వరరావు , సకలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గవిని శివరామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం : మోర్ల రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ



చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత గృహాలకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.. ఈ కార్య క్రమంలో మోర్ల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రం లోని చేనేత కుటుంబాల సంక్షే మానికి కూట మి ప్రభుత్వం పెద్ద పేట వేస్తుందని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకున్నా " నేతన్న సేవలో " పథ కాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని చేనేతలకు చంద్రబాబు నాయుడు పాల న స్వర్ణ యుగం అని, అంతే కాకుండా చేనేత కుటుంబాలకు నెలకు 200 ఉచిత విద్యుత్తు, పవర్ లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నారని తెలియజేశా రు... ఈ కార్య క్ర మంలో మోర్ల. రాం బాబు, రాష్ట్ర కార్పొరేషన్ డైరె క్టర్లు పైడిపాముల కృష్ణకు మారి, పైడి పాముల స్వప్న, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇం చార్జ మోర్ల. శివ, బూత్ ఇంచార్జ్ ఎడ్ల సురేష్, కో ఆప్షన్ నెంబర్ షేక్ నబీ గౌరీ, డీసీ చైర్మన్ నిడ మానూరి దిలీప్ కుమార్, ముమ్మనేని నాని, రావెళ్ల ఫౌండేషన్ అధినేత రావెళ్ల ఉదయ్ కుమార్, రావి చిట్టి, వేముల హరి కృష్ణ, రావి రాజు, జన్ను నాంచారయ్య, ఏసీ బాబు, తాతా ప్రదీప్, ముమ్మనేని సన్నీ, మేడి కొం డ రవి బా బు, షేక్ సిలార్,బావిశెట్టి కనకదుర్గ, కిలారు ఓంకారం పాల్గొన్నారు.



# ప్రేమ పేరుతో వంచన.. యువతి బలవన్మరణం

### న్యాయం కోసం కలెక్టరేట్ ముంగిట బాధితురాలి తల్లి కన్నీటి రోదన
### కూచిపూడి పోలీసులపై తీవ్ర ఆరోపణలు.. సాక్ష్యాలు తారుమారు చేస్తున్నారని వినతి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కన్నపేగు కోతను తట్టుకోలేక, కుమార్తె ఆత్మహత్యకు కారణమైన నిందితుడికి శిక్ష పడాలని కోరుతూ ఓ తల్లి కలెక్టరేట్ బాట పట్టింది. ప్రేమ పేరిట మోసం చేసి ప్రాణాలు తీసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకపోగా, కూచిపూడి పోలీసులు నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కన్నీరు మున్నీరై వేడుకుంది.సంఘటన వివరాలు:కృష్ణా జిల్లా మొవ్వ మండలం పెదసనగట్టిపాలెం గ్రామానికి చెందిన పేరం శైలు కుమారి అనే యువతిని, గంజాల చరణ్ గోపి అలియాస్ చింటూ గత రెండేళ్లుగా ప్రేమ పేరుతో వేధించాడు. శారీరకంగా వాడుకుని, తీరా పెళ్లి ప్రస్తావన వచ్చేసరికి ముఖం చాటేశాడు. ప్రియుడి నమ్మకద్రోహంతో తీవ్ర మనస్తాపానికి గురైన శైలు కుమారి ఈ నెల 31న ఇంటిలోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసుల తీరుపై బాధితురాలి తల్లి తీవ్ర ఆరోపణలు:తన కుమార్తె బలవన్మరణానికి కారణమైన చరణ్ గోపిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతురాలి తల్లి, బంధువులు మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అయితే కూచిపూడి పోలీసులు ఈ కేసులో ఏమాత్రం స్పందించడం లేదని బాధితురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.సాక్ష్యాల తారుమారు: మృతురాలు శైలు కుమారి నిందితుడితో మాట్లాడిన రెండు సెల్‌ఫోన్లను కూచిపూడి పోలీసులు స్వాధీనం చేసుకుని, లోపల ఉన్న కీలక సాక్ష్యాలను తుడిచేసే (తారుమారు చేసే) ప్రయత్నాలు చేస్తున్నారని మృతురాలి తల్లి సంచలన ఆరోపణ చేసింది.నిందితుడికి కొమ్ముకాస్తున్న వైనం: చట్ట ప్రకారం చర్యలు తీసుకోకుండా, నిందితుడు చరణ్ గోపికి పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు.అధికారులు స్పందించాలి – కఠినంగా శిక్షించాలి:ప్రేమ పేరుతో వంచించి, యువతి ప్రాణాలు బలిగొన్న నిందితుడు చరణ్ గోపిపై వెంటనే ఎస్సీ/ఎస్టీ లేదా సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గారు తక్షణమే జోక్యం చేసుకుని కూచిపూడి పోలీసుల తీరుపై విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



# మచిలీపట్నం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల పెరుగుదలను గణనీయంగా తగ్గించవచ్చు
### శానిటేషన్ సిబ్బంది పారిశుధ్యం పై అశ్రద్ధ వహిస్తే సహించేది లేదు
### మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం స్వర్ణ వార్డు 45 నందు మచిలీ పట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, కె. నాగరాజు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, స్వర్ణ వార్డు 45 తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, పి. వి. ఫణి కుమార్, సచివాలయ సిబ్బందితో స్వర్ణ వార్డు 45 నందు శుక్రవారం పర్యటించి శానిటేషన్ పనులను పర్యవేక్షించి, డ్రైనేజీలలో దోమల మందు పిచికారి చేయించి, ప్రజలను వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు.మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెం ట్ కమిషనర్, కె. నాగరాజుమాట్లాడుతూ .....శా నిటేషన్ సిబ్బంది నగరంలో శానిటేషన్ పై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నా రు. దోమలు మన ఆరోగ్యానికి హానికరమైన అనే క వ్యాధులను వ్యాప్తి చేసే కీటకాలు. ముఖ్యం గా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యా ధు లు దోమ ల కాటు వల్ల వస్తాయి. అందు వల్ల దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు. ఇంటి చు ట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బా లు, కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా తరచూ శుభ్రం చేయాలి అని సూచిం చారు. నీటి ట్యాంకులు, బిందెలు, డ్రమ్ములను ఎల్లప్పుడూ మూతతో మూసి ఉంచాలి.ఇంటి పరిసరాలను



పరిశు భ్రంగా ఉంచడం ద్వారా దోమల పెరుగుదలను గణనీయంగా తగ్గించవ చ్చు. కిటికీలు, తలుపుల కు దోమతెరలు అమర్చ డం, రాత్రి సమయంలో దోమతెరలను ఉప యో గించి నిద్రించడం, అవసరమైతే దోమల నివారణ క్రీములు లేదా రిపెలెంట్లు వాడడం మంచిది అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు దోమ ల కాటు నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకో వాలి.నగర కార్పొరేషన్ చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి అని కోరారు. సచివాలయ సిబ్బంది దోమల నివారణపైప్రజలకు అవగాహన పెంపొందించడం కూడా ఎం తో అవసరం. ప్రతి వ్యక్తి తన ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచితే దోమల సంఖ్య తగ్గి వ్యా ధుల వ్యాప్తిని అరికట్టవచ్చు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది. అందరూ కలిసి దోమల నివారణ చర్య లను పాటిస్తే ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాధించవచ్చు అని ప్రజలకు పిలుపునిచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే పచ్చ దనం, పరిశుభ్రతను పెంపొందించగలం అన్నా రు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొ రేషన్ స్టేట్ డైరెక్టర్, స్వర్ణ వార్డు 45 తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా సచివాలయ శానిటేషన్ సెక్రటరీ, మాచవరపు మానస, శానిటేషన్ మేస్త్రి, బట్రాజు రామశేఖర్, సచివాలయ ఏఎన్ఎం, ఎం. పద్మ, జె. కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక విమర్శలు చేస్తోంది

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని, ఆ ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో పాదయాత్రలకు శ్రీకారం చుట్టారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విమర్శించారు.ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లలో ప్రభుత్వం సంక్షేమానికి రూ.1.49 లక్షల కోట్లు, అభివృద్ధికి రూ.1.34 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ఉద్యోగుల బకాయిల విడుదల, రుణాల రీషెడ్యూలింగ్ వంటి చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు.కూటమి ప్రభుత్వ విజయాలను తట్టుకోలేక వైసీపీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలకు అఖిల భారత వేదికగా నిలిచిన ఇన్నోజెనెసిస్ హ్యాకథాన్-5.0

డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 924 మంది విద్యార్థుల భాగస్వామ్యం

15 జట్లకు రూ.5 లక్షల నగదు బహుమతులు



ప్రజాభూమి ప్రతినిధి-అగిరిపల్లి

డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల జాతీయ స్థాయి ఇన్నోజెనెసిస్ హ్యాకథాన్--5.0 ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 273 జట్లకు చెందిన 924 మంది విద్యార్థులు పాల్గొని కృత్రిమ మేధస్సు, ఏజెంటిక్ ఏఐ, ఐఓటీ, రోబోటిక్స్, హెల్త్‌కేర్, సస్టైనబిలిటీ తదితర రంగాల్లో వినూత్న పరిష్కారాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని రాష్ట్ర సైన్స్, టెక్నాలజీ ఉ ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డా. హనుమంతు పురుషోత్తం ప్రారంభించగా, హెచ్‌సీఎల్‌టెక్ అసోసియేట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసు నిమ్మ పాల్గొన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిపై వక్తలు దృష్టి సారించారు. ముగింపు కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 జట్లకు మొత్తం రూ.5 లక్షల నగదు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. విద్యార్థుల్లో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రోత్సహించే జాతీయ వేదికగా ఈ హ్యాకథాన్ నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## మల్లికార్జున, కనకదుర్గ ఆలయాల్లో విశేష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి-అగిరిపల్లి



ఆషాఢ మాసం కృష్ణపక్షం సందర్భంగా శుక్రవారం శోభనాచల గట్టుపై ఉన్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడు దేవులపల్లి శ్రీనివాసమూర్తి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు.అదే విధంగా వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన, సహస్ర పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. సాయి పర్యవేక్షించారు.

## ఫ్రైడే కార్యక్రమంతో దోమల నివారణకు ప్రజల సహకారం అవసరం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వర్షాకాలంలో దోమల వ్యాప్తి, అంటువ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ సంధ్యాప్రియ సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, లార్వా నిర్మూలన చర్యలు, అవసరమైన చోట అబేట్ స్ప్రే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూడాలని, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పీహెచ్‌సీలో అన్ని రకాల రక్తపరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంతికుమారి, విజయ జోసఫ్, ఏఎన్ఎంలు, మధ్యస్థాయి ఆరోగ్య సేవా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ పాదయాత్ర.

- ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలును డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర, నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు పాదయాత్రను జండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర, కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్,ముస్లిం స్ట్రీట్, మీదుగా కొనసాగి పాత చింతలపూడి వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పలు చోట్ల జరిగిన సభలలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేదలు, రైతులు,కార్మికులు, యువత, మహిళ లు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలు కేవలం ఎన్నికల హామీలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన హామీలు ఎక్కడ అమలయ్యాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు,వంటగ్యాస్,పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు.పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ద్రవ్యోల్బణం కారణంగా మధ్య తరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ధరల నియంత్రణకు సమర్థమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతా కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నప్పటికీ రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, సాగు వ్యయాలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,వారికి సమగ్ర రక్షణ కల్పించే విధానాలను అమలు చేయాలని అన్నారు. సిపిఐ నాయకులు డి.రంగనాథ్ మాట్లాడుతూ విద్య,వైద్య రంగాలకు తగిన నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యా,వైద్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసే విధానాలను విరమించుకోవాలని సూచించారు.ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,జిల్లా సమితి సభ్యులు కంచర్ల గురవయ్య, పుల్లూరి సోమశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు,మండల కమిటీ సభ్యులు డి. రంగనాథ్, జే రామచంద్రారెడ్డి,ముల్లగిరి నాగేశ్వరరావు, ఎస్కే మస్తాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కలపర్తి సిద్దు, గట్టు వెంకటేశ్వరరావు,అచ్యుత్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



అగ్నికులక్షత్రియ సామాజిక వర్గం అభివృద్ధికి పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ విశేష కృషి చేశారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ తన సామాజిక వర్గంతో పాటు పేదల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సమాజ సంస్కర్త అని కొనియాడారు. 1890లో కాకినాడ సమీపంలోని కోరంగి గ్రామంలో అగ్నికుల క్షత్రియుల ప్రప్రథమ రాష్ట్రస్థాయి మహాసభను నిర్వహించి, ఆ సామాజిక వర్గీయులను ఒకతాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలోనూ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ విశేష సేవలు అందించారన్నారు. 120 రకాల ఔషధాలను తయారు చేసి దేశ విదేశాలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకు రావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు.కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. శ్రీదేవి, ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విశ్వమోహన్ రెడ్డి, ,బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, ప్రభృతులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరలపై అవగాహన సదస్సు.

ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో సింగగూడెం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. సైబర్ నేరాల కొరకు 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కి ఫోన్ చేయాలని తెలిపారు. మహిళల రక్షణ కోసం 181 కి సమాచారం ఇవ్వాలన్నారు. బాలల రక్షణ కొరకు 1098 కి సమాచారం ఇవ్వాలన్నారు.

### మెగా డీఎస్సీ అక్రమాలపై

## సీబీఐ విచారణ జరిపించి లోకేష్ రాజీనామా చేయాలి: వైఎస్సార్‌సీపీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) అధ్యక్షతన యూత్, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. మెగా డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు,యువజన, విద్యార్థి నాయకులు,పార్టీ కార్యకర్తలు,మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



### చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనలేని కృషి చేస్తున్నాయి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తున్నదన్నారు. నేతన్న సేవలో పథకంలో అర్హులైన ప్రతీ చేనేత కార్మికులకు 25 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాయని, అంతేకాక చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. చేనేత సహకార సంఘాలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను సంరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కె. అప్పారావు, అభివృద్ధి అధికారి బి. హనుమంతరావు, మేనేజర్ తుమ్మల సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి,బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, చేనేత సంఘాల ప్రతినిధులు గుంటూరు సత్యవతి, మారకా శివయ్య, పోలిన వీరాస్వామి, దొడ్డిపట్ల కోటిలింగం,, నరుని లక్ష్మారావు, దివి లక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.


## జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరలపై అవగాహన సదస్సు.



ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో సింగగూడెం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. సైబర్ నేరాల కొరకు 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కి ఫోన్ చేయాలని తెలిపారు. మహిళల రక్షణ కోసం 181 కి సమాచారం ఇవ్వాలన్నారు. బాలల రక్షణ కొరకు 1098 కి సమాచారం ఇవ్వాలన్నారు.


## జిల్లా పోలీస్ కార్యాలయంలో పొన్నమండ లక్ష్మణ స్వామి జయంతి వేడుకలు.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా పోలీసు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో బడుగుల ఆశాజ్యోతి పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతి పురస్కరించుకుని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాద్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. బల హీన వర్గాల హక్కుల సాధన కోసం వర్మ చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, ఆయన చేసిన నిస్వార్థ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఆయా వర్గాల రక్షణ కోసం పోలీసు యంత్రాంగం అంతా అంకితభావం తో పనిచేయాలని అదనపు ఎస్పీ అడ్మిన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

### సూపర్ ఎల్ నినో అలర్ట్..

## ఆగస్టు, సెప్టెంబర్‌లో తీవ్రతరం



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ప్రపంచ వాతావరణ సంస్థ కీలక హెచ్చరిక జారీ చేసింది. రానున్న వారాల్లో సూపర్ ఎల్ నినో మరింత బలపడనుందగా, ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని తెలిపింది.భారత్‌లో ప్రభావంఈ రుతుపవన సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పం, వాయువ్య ప్రాంతాల్లో తేమ కొరత, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డబ్ల్యూ హెచ్చో ప్రకటించింది.మరోవైపు ఈశాన్య రాష్ట్రాల్లో, ముఖ్యం గా అస్సాంలో భారీ వర్షాలు, వరదల ముప్పు కొనసాగుతోంది.

**ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి..!**

ఐరోపా ఇప్పటికే తీవ్ర ఉష్ణోగ్రతలు, కార్చిచ్చులతో అల్లాడుతోంది.ఫ్రాన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించగా, లక్షలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో 40డిగ్రీలకి పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవి మంటలు, కరువు పరిస్థితులు తీవ్రతరమవుతున్నాయి.ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ హెచ్చరిస్తూ... "ఎల్ నినో మన గుమ్మం వద్ద కాదు... మన ఇంట్లోకి వచ్చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే" అని వ్యాఖ్యానించారు.

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

బిడ్డ పుట్టిన గంటలోపు ఇచ్చే ముర్రిపాలే శిశువుకు తొలి టీకా వంటివని, వాటిలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. జననం తర్వాత తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు సహా ఎలాంటి ఇతర ద్రవాలు ఇవ్వకూడదని సూచించారు. ఇతర ద్రవాలు ఇవ్వడం వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆగిరిపల్లి కార్మిక వైద్యశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, కొండకాలనీ పాఠశాలలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెచ్‌వీ రమణతో పాటు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ఘాతంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

### హాస్టల్ వార్డెన్,హెచ్ ఏం సస్పెన్షన్





ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

మండలంలోని శివకాశిపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఓ గిరిజన విద్యార్థిని విద్యుత్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు కారణంగా భావించి హాస్టల్ వార్డెన్ ,పాఠశాల హెచ్ ఏం లను ఐటిడిఏ పీఓ రాములు నాయక్ డిడి జగన్నాథ రావులు సస్పెండ్ చేశారు.మండలంలోని చిట్టంరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కెచ్చేల లక్ష్మీ పార్వతి (13) శివకాశిపురం ఆశ్రమ పాఠశాలలో 8వతరగతి విద్యనభ్యసిస్తోంది. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో కిటికీ పై బట్టలు తీసుకునే క్రమంలో ప్రమాదవశాత్తు కిటికీ వద్ద ఉన్న కరెంట్ వైరుకు ఆమె చేయి తగిలి విద్యుత్ఘాతానికి గురైంది.హాస్టల్ వార్డెన్,సిబ్బంది సహాయంతో వెంటనే లక్ష్మీపార్వతినీ ప్రభుత్వ వైద్యశాల కు తరలించగా అప్పటికే విద్యార్థినీ ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న తల్లి దండ్రులు ,ఆదివాసీ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ఆశ్రమ పాఠశాల వద్దకు చేరుకుని మృతదేహంతో ధర్నా చేపట్టారు. వార్డెన్ నిర్లక్ష్యం వలనే తమ కుమార్తె మృతి చెందిందని తగిన న్యాయం చేయాలని నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న ఐటిడిఏ పీఓ రాములు నాయక్ ,డిడి జగన్నాథ రావు ఆశ్రమ పాఠశాలకు చేరుకుని విద్యార్థిని కుటుంబానికి 50 వేల నగదు తక్షణ సహాయం చేశారు.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ,ఉద్యోగం ఇవ్వాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేయడంతో జిల్లా అధికారుల దృష్టికి విషయం తెలియపరచి తగిన న్యాయం చేస్తామని ప్రకటించడంతో ఆందోళన కారులు మృత దేహాన్ని తీసుకుని దహన సంస్కారాలకు సిద్ధమయ్యారు.యస్ ఐ నవీన్ కుమార్,సిబ్బంది ఆశ్రమ పాఠశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా బందోబస్తు నిర్వహించారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ

# రెండవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

- డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి
- విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి: చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డీఎస్సీ పరీక్షల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు రావులపాలెం లోని పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఆత్రేయపురం మండల యువజన విభాగం అధ్యక్షుడు మట్ట అనిల్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు దిద్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షను చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు పాల్గొనగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షల నిర్వహణపై వచ్చిన ఆరోపణలకు ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. మెరిట్ జాబితా, మార్కులు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేసి అభ్యర్థుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ పాఠ్యపుస్తకాల సరఫరా పూర్తికాకపోవడం, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. క్రీడలు, విద్యా రంగాల్లో ప్రతిభ కంటే రాజకీయ ప్రాధాన్యానికే ఎక్కువ విలువ ఇస్తున్నారని విమర్శించారు.

డీఎస్సీ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిగి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు, అలాగే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## విఆర్ పురంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు




ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

పోలవరం జిల్లా ఐ.సి.డి. యస్ ప్రాజెక్టు కూనవరం పరిధిలోనీ, విఆర్ పురం గ్రామం అంగన్వాడి కేంద్రం వద్ద శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వి మల్లిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలే శిశువుకు ఆహారం, తల్లిపాలే నీరని, తల్లిపాలు బిడ్డకు ఉత్తమ పోషకాహారమని, శిశువు కోరినప్పుడల్లా పగలు-రాత్రి తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలలు పూర్తయిన తరువాత తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమం లో సెక్టర్ సూపర్వైజర్ ఏ. నయోమి రాణి, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిలు, పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలనలో పల్లెల్లో అభివృద్ధి వేగవంతం

- అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ప్రజలకు అందుతుంది.
- కలవచర్లలో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



కూటమి రెండేళ్ల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం కలవచర్లలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రహదారులను ముందుగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కమ్యూనిటీ హాల్ ని పరిశీలించి, 5 లక్షలు రూపాయలతో మిగిలిన పనులను పూర్తి చేయడం ద్వారా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ప్రజలు తమపై నమ్మకం పెట్టుకుని ఇచ్చిన భారీ విజయాన్ని బాధ్యతగా తీసుకొని పాలన సాగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం మొదలైన అభివృద్ధి పనులు చేస్తూనే సంక్షేమ పథకాలను సైతం అమలు చేస్తున్నామన్నారు. పెంచిన పింఛన్లు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులనూ ప్రజలకు వివరించారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని గుర్తు చేశారు.

## అరుంధతి పేటలో
## డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలోని అరుంధతి పేటలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి స్లాబ్ నిర్మాణం చేపట్టేందుకు యువగలం సభ్యులు ముందుకు వచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులకు అవసరమైన మెటీరియల్‌ను అందజేశారని కొడమంచిలి జాన్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఇసుక, మెటల్, ఐరన్‌తో పాటు కొంత సిమెంట్‌ను అందించి నిర్మాణ పనులకు సహకరించారు.



స్లాబ్ నిర్మాణంలో భాగంగా పిల్లర్ల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, వెలుగుబంటి రఘు, కూచిపూడి లక్షణరావు, యువగలం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి కృష్ణ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే అరుంధతి యూత్ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ యువగలం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఇంటర్ విద్యార్థులకు పోలీసుల అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా పెరుగుతుందో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయని, విద్యార్థులు వీటి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కొవ్వూరు రూరల్ సీఐ కె. విజయబాబు సూచించారు.తాళ్లపూడి శ్రీ కరిబండి విద్యా సంస్థల ఆధ్వర్యంలోని ఎస్.కె.జి.ఆర్ అండ్ ఎస్.ఎస్.కె. జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల కోసం సైబర్ క్రైమ్ మరియు భద్రతా చిట్కాలపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సైబర్ టీం సిబ్బంది ప్రసాద్ మరియు సాయి దీప్ విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సైబర్ నేరగాళ్లు అనుసరించే సరికొత్త మోసాల విధానాలను వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్స్ మరియు లింక్స్ ఓటీపీ మరియు బ్యాంక్ వివరాలు ఇతరులతో పంచుకోకపోవడం సైబర్ వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ విజయబాబు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయడం, వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో షేర్ చేయడం చేయకూడదని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసాల బారిన పడితే భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా స్థానిక పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఎస్సై టి. రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సైబర్ చట్టాలు, భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో డిజిటల్ మోసాల నుంచి సులభంగా రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాథస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ పి మురళి, వైస్ ప్రిన్సిపాల్ మాధవరావు, పోలీసు సిబ్బంది సురేష్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి: జిల్లా వ్యవసాయ అధికారి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన "రైతన్న మీకోసం - ఎల్‌నినో ప్రభావ నివారణ" కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ బాషా ప్రారంభించి రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. అనంతరం వరి పొలాలను పరిశీలించి పంట పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షాభావం, తేమ కొరత వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి, మినుము రైతులు ఈ నెల 15లోగా క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలని, కౌలు రైతులు కూడా కౌలు కార్డు ద్వారా బీమా పొందవచ్చని తెలిపారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో ప్రతి రైతు, ప్రతి భూమిని సందర్శించి పంట పరిస్థితులు నమోదు చేయడం, కరువు నివారణ చర్యలు, సూక్ష్మ నీటిపారుదల, మల్చింగ్, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, కార్యక్రమ పురోగతిని ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుంచి రక్షణ కోసం పంటల నమోదు, పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని, వాతావరణ సూచనలు పాటిస్తూ వ్యవసాయ శాఖ సాంకేతిక సలహాలను అనుసరించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని, మండల ఉద్యాన అధికారి కె. జ్యోతి ప్రియాంక, చిన్న ఆగిరిపల్లి టీడీపీ అధ్యక్షుడు పామర్తి రామాంజనేయులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు నిరాధారం: రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



మెగా డీఎస్సీపై ఎలాంటి ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా కోరడం రాజకీయ నాటకమని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మ న్, ఏలూరు జనసేన ఇన్‌చార్జి రెడ్డి అప్పల నాయుడు విమర్శించారు. రిలే నిరాహార దీక్షల పేరు తో పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిడి తీసుకురావడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటే, వైసీపీ తప్పుడు ప్రచారాలతో యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. నిజంగా ఆధారాలు ఉంటే చట్టబద్ధ సంస్థలకు సమర్పించాలని, ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలను మానుకోవాలని సూచించారు.గత వైసీపీ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులను నిరాశపరిచిన నాయకులకు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, నగిరెడ్డి కాశి నరేష్, వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, జనసేన రవి, వాసా సాయి పాల్గొన్నారు.

## మఠంగూడెం గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-లింగపాలెం

లింగపాలెం మండలంలోని మఠంగూడెం గ్రామంలో ఎల్‌నీనో ప్రభావ నివారణ ప్రణాళికలో భాగంగా 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో రైతులు బోర్ల కింద అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల అపరాలు, జొన్న, నువ్వులు, ఉలవలు తదితర పంటలను సాగు చేయాలని సూచించారు.వరి సాగు చేస్తున్న రైతులు పీఎం ఫసల్ బీమా యోజన కింద ఎకరానికి రూ.840 ప్రీమియం చెల్లించి పంట బీమా పొందాలని తెలిపారు. అలాగే ఈ వారం రోజుల పాటు ప్రతి రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి గ్రామంలోని ప్రతి సర్వే నంబర్‌ను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించి యాప్‌లో నమోదు చేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో మఠంగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు, ర్యాంకుల చక్రధరరావు, తూంపాటి కిషోర్, తాళం సోంబాబు, గంటా రాజేంద్రప్రసాద్, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి ఎస్. మానస, స్థానిక రైతులు పాల్గొన్నారు.

### ఈ నెల 10న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఈ నెల 10వ తేదీన ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కలిదిండి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల లో అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి.కె,జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్లు సంయుక్తంగా పర్యటన సాగే ప్రాంతాలను తనిఖీ చేశారు.ఈ పర్యవేక్షణలో రెవెన్యూ , పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్ ఏర్పాట్లపై అధికారులకు తగిన సలహాలు, సూచనలు అందజేసి పర్యటనను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

# సంక్షేమ శాఖ వసతి గృహాలలో పిల్లలకు మెరుగైన సేవలు అందించాలి

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులతో సమావేశమై సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము
అనంతపురం నగరంలోని స్థానిక ఆర్ అండ్ అతిథి గృహంలో సంక్షేమ శాఖ అధికారులతో నేటి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప గారు సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ వసతి గృహాల్లో పేద విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీస్తూ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని సంక్షేమ హాస్టల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. కొన్ని శాఖల అధికారులు స్పందించడం లేదని, అలాంటి వారిపైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంబేద్కర్ గురుకులాలలో సీట్ల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని డిసిఓ దాదా పీర్ ను కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి, సాంఘిక సంక్షేమ శాఖ ఎస్ డబ్ల్యూ ఓ లు రామ్మోహన్ రాము నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం ఎల్ నినో ప్రభావం నివారణ కార్యచరణ ప్రణాళిక



ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండలం అన్ని రైతు సేవ కేంద్రాల నందు రైతన్న మీకోసం ఎల్ నినో ప్రభావం నివారణ కార్యచరణ ప్రణాళిక కార్యక్రమము శుక్రవారం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమం నందు 1. రైతుల కమతాల సందర్శన 2. వాతావరణ సానుకూల పంటల ప్రణాళిక 3.సమగ్ర సలహాలు, సాంకేతిక మార్గదర్శనం 4. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించి ఆదాయ భద్రతను కాపాడుట . మన చర్యలే మనకు రక్ష 1.ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి పంట కుంటల్లో భద్రపరిచి,జీవనాధార తడులు కోసం వినియోగించుట . 2.బిందు తుంపర సేద్యం ప్రోత్సహించుట . 3.ఆరు తడి పంటలు మరియు తక్కువ కాల పరిమితి రకాల సాగు. 4.అంతర పంటలు మిశ్రమ పంటల సాగు గురించి ఈ కార్యక్రమం లో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయాధికారిని ఆర్.కాత్యాయిని , వ్యవసాయ విస్తర్ణ అధికారి నాగిరెడ్డి, వి.హెచ్.ఎ, వి.ఎ.ఎ. యమ్. పి.ఇ ఓ లు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# కేజీబీవీ విద్యార్థినులకు భద్రతపై అవగాహన

### సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎస్ ఐ కే ప్రసాద్



ప్రజాభూమి శింగనమల
మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఎస్ ఐ కె ప్రసాద్ సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలకు మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాలు పోక్సో చట్టం, మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, శక్తి యాప్ వినియోగం, డయల్ 100, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై విద్యార్థినీలకు వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థినులు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను,ఆశ్రయించాలని ఎస్ ఐ ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ పోస్టర్ల విడుదల - విజయవంతం చేయాలని పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
బద్లావ్ జరూరీ హై - దేశ్ కో బచావో, మోడీ హటావో అనే నినాదంతో సెప్టెంబర్ 1వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చలో ఢిల్లీ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, మార్పు కోసం బద్లావ్ జరూరీ హై-దేశ్ కో బచావో, మోడీ హటావో నినాదంతో మార్పు కోసం చలో ఢిల్లీ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 15 వరకు పాదయాత్రలు నిర్వహించాలని, అలాగే 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీ మార్పు కోసం ర్యాలీలో రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున సిపిఐ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని, అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, దళితులు, ఆదివాసులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాలపై దాడులు ఆపాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కార్యకర్తల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు డి.బాబు, సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు కమల్ భాష, చాంద్ భాషా, శ్రీనివాసులు, చలపతి,సాబీరా,నౌషాద్, సమీవుల్లా, అసియా తదితరులు పాల్గొన్నారు.



# గుత్తి - గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించమని కేంద్ర రహదారుల శాఖ మంత్రిని కోరిన అనంతపురం ఎంపీ అంబికా..



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదల, రోడ్డు భద్రత, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి కేంద్ర రహదారుల రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి 3 కీలక వినతిపత్రాలను సమర్పించారు. అనంతపురం జిల్లా భవిష్యత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ రహదారి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీ కోరారు. హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. హైదరాబాద్--బెంగళూరు మధ్య ఉన్న చీఎ-44 దేశంలో అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారులలో ఒకటని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు లేన్లుగా ఉన్న ఈ మార్గం సామర్థ్యానికి మించి వాహన రాకపోకలు సాగుతున్నందున తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. ఈ రహదారిని విస్తరించేందుకు గతంలో డీపీఆర్‌లు సిద్ధమైనప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గుర్తుచేస్తూ, తక్షణమే పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి ప్రాధాన్యత ఆధారంగా విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే గుత్తి - గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ అంబిక కోరారు. అనంతపురం పట్టణంలో చీఎ-44పై సర్వీస్ రోడ్లు, వాహన అండర్‌పాస్‌లలో మార్పులు అవసరం. అనంతపురం పట్టణ పరిధిలోని సాక్షి కార్యాలయం అండర్‌పాస్ నుంచి ప్రసన్నాయపల్లి అండర్‌పాస్ వరకు సుమారు 750 మీటర్ల మేర సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ తెలిపారు. ఈ కారణంగా ప్రధాన రహదారిని దాటాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో సర్వీస్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ప్రసన్నాయపల్లి వద్ద ప్రతిపాదిత వాహన అండర్‌పాస్‌ను ప్రస్తుతం నిర్ణయించిన ప్రదేశం నుంచి ప్రధాన క్రాస్‌రోడ్డు సమీపానికి మార్చాలని సూచించారు. చీఎ-42 -- చీఎ-544డి మధ్య నేరుగా లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి అనంతపురం నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అనుసంధానించే "తూర్పు బైపాస్" నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ బైపాస్‌ను అనంతపురం--తాడిపత్రి రహదారి నుంచి అనంతపురం--చెన్నై రహదారికి అనుసంధానించేలా ప్రతిపాదించారు. దీని ద్వారా పట్టణంలోకి వచ్చే సిమెంట్ లారీలు, ఇతర భారీ రవాణా వాహనాలను నగరానికి వెలుపలే మళ్లించడం సాధ్యమై, ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే అనంతపురం నగర విస్తరణకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొంటూ, బైపాస్ నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం సమగ్ర అభివృద్ధే లక్ష్యం అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సురక్షితమైన, ఆధునిక రవాణా సదుపాయాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు అమలైతే అనంతపురం నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని, పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేతలకు ఉపాధి కల్పించాలి

### చేనేత సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత - జిల్లా రెవెన్యూ అధికారి మలోల



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు 12వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ చేనేత మన జాతి సంపద దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చేనేత వస్త్రాలు ధరించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాక మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోగలిగిన వారమవుతామన్నారు. చేనేత రంగానికి భారతదేశంలో సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. భారతీయ చేనేత కళాకారుల సృజన అద్భుతమైనదని చేనేతలు వస్త్రాలు నేయడంలో వారి ప్రతిభ అంతర్జాతీయ ఖ్యాతి గడించిందన్నారు. అగ్గిపెట్టలో ఇమిడిపోయే చీరలను నేసిన ఘనత భారత చేనేత కళాకారులదన్నారు. జాతిపిత గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని రాట్నం మన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించిందన్నారు. వ్యవసాయ రంగం తర్వాత దేశంలో అత్యధికులకు జీవనోపాధి కల్పిస్తున్నది చేనేత రంగమేనన్నారు. దేశంలో కోటి 30 లక్షల మందికి ఈ రంగం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుందని పరోక్షంగా మరో 9, కోట్ల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న చేనేత వస్త్రాల్లో 95% భారతదేశంలో చేనేత ఉత్పత్తి అవుతుంది. దేశంలో తయారవుతున్న వస్త్రాల్లో చేనేత వాటా 23% అన్నారు. మన చేనేత సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.
2015 ఆగస్టు 7న చెన్నైలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని చేనేత యొక్క విశిష్టతను వివరించడం జరిగిందన్నారు. 1905,ఆగస్టు 7న కలకత్తా టౌన్ హాల్లో మొట్టమొదటిగా స్వదేశీ ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని స్వదేశీ వస్త్రాలనే వాడాలని అప్పటి నాయకులు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందువల్ల ప్రతి ఏటా ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత రంగం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేనేత రంగ ప్రయోజనాల కోసం అన్ని రకాల నూలును కొనడం, నిల్వ చేయడం మార్కెటింగ్ వంటి కార్యకలాపాలను కార్పొరేషన్ ద్వారా చేపడుతుందన్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న మన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలలోని 735 మంది చేనేత లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు 15,02,22,000/-రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఫాదర్ ఫెర్రర్ విగ్రహం నుంచి కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్ వరకు చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత పట్టుకొని నా దేశం-నా చేనేత, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించండి, చేనేత మన జాతి సంపద దానిని కాపాడడం మనందరి బాధ్యత, అనే నినాదాలతో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి బసవరాజు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి అరుణకుమారి, జిల్లాలోని చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### -జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఆదివాసులకు భారత ప్రభుత్వం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక జూనియర్ సివిల్ జెడ్జి నారంరెడ్డి నిఖిల్ రెడ్డి సూచించారు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఆదివాసులకు ప్రత్యేక భాష, వేషధారణ, సంస్కృతి ఉంటుందన్నారు. ముఖ్యంగా అటవీ భూములపై ఆదివాసులకు హక్కులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇదే విషయాన్ని సైతం ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించి అటవీ భూములను సాగు చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయమని, అన్ని వర్గాల మతాలను గౌరవిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను ఆయా వర్గాలు అనుసరించుకునే విధంగా భారత రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఆదివాసుల కోసం కల్పించిన హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా శిక్షలు తప్పవని తెలిపారు. 14 సంవత్సరాల వరకు నిర్బంధ విద్యను భారత ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని న్యాయమూర్తి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ, విద్యార్థులు మూఢనమ్మకాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయని, శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. శాస్త్ర సాంకేతిక విద్య ఎంతో అభివృద్ధి చెంది చంద్రుడిపై పంటలు సాగు చేసే స్థాయికి సైన్స్ చేరుకుందన్నారు. మానవ సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూరాధ, న్యాయవాది పురుషోత్తం రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్

### శింగనమల సీహెచ్‌సీ ఆసుపత్రిలో సేవలపై ఆరా



ప్రజా భూమి శింగనమల
శింగనమల మండల కేంద్రం లోని సీహెచ్‌సీ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ని డీసీహెచ్ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అమలవుతున్న అభ సేవలు, ఆరోగ్య శ్రీ సేవలను వినియోగించుకుంటున్నారా అనే విషయాన్ని రోగులను వారిని నేరుగా అడిగి



తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగుల అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా ఆసుపత్రి పరిశుభ్రతను పరిశీలించిన డీసీహెచ్ఎస్ ఆసుపత్రిని శుభ్రంగా నిర్వహిస్తున్న శానిటైజేషన్ సిబ్బందిని, అభినందించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రోహినాథ్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు,తీసుకుంటున్నామని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పుట్లూరు మండలంలోరైతన్న మీకోసం కార్యక్రమం

ప్రజాభూమి,పుట్లూరు. మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమంమరియు పంటల సాగు పైన ఎల్ నినో పరిస్థితి అంచనా వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు సంయుక్తంగా పుట్లూరు మండలం కందికాపుల , కడవకల్లు, శనగలగూడూరు, వెంగన్న పల్లె గ్రామ కేంద్రాల్లో పర్యటించారు. ప్రస్తుతం ఎల్ నినో కారణంగా ఉన్న బెట్ట పరిస్థితులు అధిగమించడానికి రైతులందరూ వేరుశనగ కంది పంటల్లో పొటాషియం నైట్రేట్ 5గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి ఒక లీటర్ నీకు చొప్పున 200 లీటర్లగాను ఒక ఎకరానికి పిచికారి చేయవలసిందిగా తెలిపారు. ప్రస్తుతము సాగు చేసిన పంటల్లో సూచనలు ప్రస్తుతం సాగు చేసిన అరటి, మొక్క జొన్న పంటలలో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి వేసే రైతులు అందరూ ఈ సంవత్సరం వరి కాకుండా మినుములు, పెసర వంటి పంటలు వరి మాగానుల్లో వేసేందుకు సిద్ధం కావాలని రైతులకు వ్యవసాయ అధికారి కాత్యాయని సూచించారు. రైతులందరూ వాతావరణ భీమా ఔదీజ×ూ ( వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీం) మరియు ప్రధానమంత్రి పంటల భీమా ాఏీఖీద్ పి ఎం ఎఫ్ బి వై(ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన) పథకాలలో తప్పనిసరిగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి, నీటి పొదుపు: నీటి వినియోగంలో జాగ్రత్త వహించాలి. బోర్ లలో నీళ్ళు తగ్గకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నవీర స్వామి, ఏఈవో ప్రసాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్, డాక్టర్ సుధా రాణి, డాక్టర్ చందన, కళాశాల సిబ్బంది డాక్టర్ కవిత, డాక్టర్ సుస్మిత, రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రీదేవి, రాష్మిత, రాజ్యలక్ష్మి, వసుధకర్ రెడ్డి పాల్గొన్నారు.



# పుట్లూరు మండలంలోని ఎస్ గూడూరు గ్రామంలో సిపిఐ పార్టీల చేరిన 15 కుటుంబాలు

ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండలంలో మోడీ అరాచక పాలనకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార జీపు జాత జిల్లా వ్యాప్తంగా ఆగస్టు6 నుంచి 15 వరకు ప్రచార జీపు జాతర నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా పుట్లూరు మండలానికి ప్రచార జీపు జాత వచ్చిన సందర్భంలో మండల కార్యదర్శి డి పెద్దయ్య అధ్యక్షతన, ఎస్, గూడురు గ్రామంలో ఎస్సీ కాలనీలో దాదాపు 12 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి పి,నారాయణ స్వామి గారి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరడం జరిగినది. చేరిన వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి, నారాయణస్వామి , సహాయ కార్యదర్శిలు, సి మల్లికార్జున , య, రాజా రెడ్డి , నియోజకవర్గ కార్యదర్శి , నారాయణస్వామి గారు సిపిఐ పార్టీ కండవా వేసి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించడం జరిగినది. పుట్లూరు మండలంలో సిపిఐ పార్టీ డి, పెద్దయ్య గత 2005సంవత్సరాల క్రితం ఏఐవైఎఫ్ సంఘంలో చేరి అప్పటినుంచి పుట్లూరు మండలంలో ప్రజా సంఘం అనంతరం మండల కార్యదర్శిగా 2014 సంవత్సరంలో ఎన్నికై సిపిఐ పార్టీ నిర్మాణం చేయడం జరిగినది, అప్పటి నుంచి ప్రజల తరఫున అను నిత్యం ప్రజా సమస్యలు అలుపెరుగని పోరాటాలు సిపిఐ పార్టీ ద్వారా చేస్తున్న సందర్భంలో గూడూరు లోని కాలనీవాసులు సిపిఐ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగింది, పార్టీల చేరిన వారు, అసితమ్మ గారి నారాయణ, లింగమయ్య యాదవ్, శివయ్య యాదవ్, లక్ష్మీనారాయణ, దేవర నారాయణ, విశ్వనాథ్, కుళ్లాయప్ప, దస్తగిరి, కుళ్లాయమ్మ, బుజ్జయ్య, ఎర్రయ్య, రామాంజనేయులు, చేరినారు.



# రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - అర్హులైన ప్రతి రైతుకు భూ హక్కు కల్పిస్తాం: చమర్తి జగన్మోహన్ రాజు, అతికారి క్రిష్ణ




ప్రజాభూమి, సిద్ధవటం: రైతుల రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. సిద్ధవటం మండలం మాధవరం-1 బంగారుపేటలోని కనకదుర్గ కళ్యాణ మండపంలో శుక్రవారం రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల రైతుల కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సమస్యల పరిష్కార వేదికలో రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, రెవెన్యూ భూముల విషయంలో అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్‌కేఆర్ నగర్‌లోని దళిత రైతులకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ భూ హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని భూములకు సంబంధించి కొందరు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకుని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేస్తామని తెలిపారు. జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ.. నిజమైన పట్టాదారులు, భూ హక్కుదారుల సమస్యలను పరిష్కరించేందుకే ఈ వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు, ఎస్సీ దళితుల భూముల విషయంలో జరిగిన అన్యాయాలను పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీనివాసరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, కడప, బద్వేల్ ఆర్డీవోలు మురళి, చంద్రమోహన్, నియోజకవర్గ స్థాయి అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్ స్కూల్లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

– చేనేత కార్మికులకు ఘనంగా సత్కారం



ప్రజాభూమి, సిద్ధవటం: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్ధవటం మండలం ఉప్పరపల్లి సాయినగర్‌లోని హ్యాపీ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అర్హులైన నేతన్నలకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సహాయం, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. గత ప్రభుత్వం ముడిసరుకుల ధరలు పెరగడంతో నేతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ మాధవరం ప్రాంతంలో విద్యాభివృద్ధికి కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పట్టు, ముడిసరుకుల అధిక ధరల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతన్నల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, డాక్టర్ వీరభద్రుడు, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జయకృష్ణ, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ రామా నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చలమయ్య యాదవ్, కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి, చేనేత కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలి

### - ఆర్ సి డి ఎస్ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలని ఆర్ సి డి ఎస్ జాతీయ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి సమాజానికి అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌కు మాత్రం నాయకత్వం ఇవ్వక పోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. కార్పొరేషన్‌కు నాయకత్వం లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, యువత, మహిళలు ప్రభుత్వ సహాయానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన రెడ్డి సమాజాన్ని ఇకపై నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలి, నిరుపేద రైతులు, విద్యార్థులు, మహిళలు, యువతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి, లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## వాకా చంద్రశేఖర్ కు ఘన సన్మానం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్ ను పి ఎస్ హెచ్ ఎం ఖదీర్ బాష, తెలుగు పండిట్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. చంద్రశేఖర్ ను ఎస్ టి యు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా ఇటీవల నియమించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సన్మాన సభలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడుతూ వాకా చంద్రశేఖర్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి విద్య, సాంస్కృతిక రంగాలలో తన వంతు కృషి చేయాలన్నారు. ఎస్ టి యు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా నియమించబడిన వాకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనను సన్మానించిన ఉపాధ్యా యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, సురేష్ కుమార్, మహేష్ కుమార్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

### - విద్యార్థుల ప్రగతి, క్రమశిక్షణపై చర్చ- ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రగతి, క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలు, కళాశాల అభివృద్ధిపై చర్చించేందుకు తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాన్ని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, విద్యా పనితీరు, పరీక్షల ఫలితాలు, క్రమశిక్షణ, భవిష్యత్ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, అధ్యాపకులు సమన్వయంతో కృషి చేయాలని ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ కోరారు. విద్యార్థుల హాజరు, చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు నాగేంద్ర, డా. సతీష్, కుమార్ రాజా, మసూద్, రాజారెడ్డి, బాబు రవిచంద్ర, పీడీ తేజేంద్ర, ప్రసాద్, వినోద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సువర్ణయుగ సూత్రధారి శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవం -అంధులకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల

1509వ సంవత్సరంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తిగా సింహాసనాన్ని అధిష్టించిన ధర్మ పరిరక్షకుడు, కళా సాహిత్య పోషకుడు శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. విజయనగర సామ్రాజ్య వైభవాన్ని, ఆయన ప్రజా పాలనా విధానాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని అంధులకు భోజనాలు వడ్డించారు. కృష్ణదేవరాయలు ప్రజలను సొంత బిడ్డలుగా చూసిన రాజు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని అభాగ్యులకు సేవ చేయడమే మనకు నిజమైన నివాళి అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్,నామా ప్రతాప్ రాయల్, ఆకుల ప్రసాద్, బొల్లు భాస్కర్, బొల్లు శ్రీను, నంబూరి నరసింహులు, కొంగనపల్లి శ్రీను, కొంగనపల్లి సాయి కిషోర్ తదితర బలిజసంఘ నాయకులు పాల్గొన్నారు.

## మార్గదర్శక సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలి - జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్

### -మత్తు నిర్మూలన నిత్యం చర్చ జరగాలి - సీఐ చెన్నారెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

మార్గదర్శకమైన సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలన - సామాజిక అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ అనిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే సానుకూల మార్పు సాధ్యమని, ప్రతి ఒక్కరు ఉత్తమ పౌరులుగా నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అబ్కారి శాఖ సీఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలపై అవగాహన ఒకరోజు కార్యక్రమం కాకుండా నిత్యం చర్చ జరగాలని అన్నారు. గ్రామాలు, విద్యాసంస్థలు, కుటుంబాల్లో మత్తు దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని, మత్తు రహిత సమాజం కోసం విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, పోలీసు, అబ్కారి శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ యువతను మత్తు వ్యసనాల నుంచి కాపాడటం సమాజ బాధ్యత అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో మత్తుకు నో చెప్పండి - భవిష్యత్తుకు అవును చెప్పండి అనే నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో అన్యాయం - లోకేష్ రాజీనామా చేయాలి: వైకాపా

**-డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో మోసం - రిలే దీక్షలో వైకాపా ఆగ్రహం**
**-జగన్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు న్యాయం - శశికాంత్ రెడ్డి**




ప్రజాభూమి,పులివెందుల

మెగా డీఎస్సీలో యువకులకు అన్యాయం జరిగిందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డీవీ శశికాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందులలో వైకాపా ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ దీక్షలో తొండూరు, చక్రాయపేట మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన అధ్వానంగా ఉందన్నారు. కష్టపడి చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్పోర్ట్స్ కోటా పేరుతో వారికి నచ్చిన వారికి నియామకాలు ఇచ్చారని ఆరోపించారు. పాత జీవోలను తొలగించి కొత్త జీవోలు సృష్టించి తమకు తొత్తులుగా పనిచేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి రూ.3000, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని,జగన్ మళ్లీ అధికారంలోకి వస్తేనే యువకులకు న్యాయం జరుగుతుంది అని స్పష్టం చేశారు. కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లేటప్పుడు సూపర్ సిక్స్ పథకాలు, పెండింగ్ పనులు, కొత్త పెన్షన్ల గురించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, కొంగనపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

### - చేనేత కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సాయం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసిందన్నారు. ఈ పథకం ద్వారా రూ.179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కల్పించనున్నట్లు తెలిపారు. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలకు అండగా నిలవాలని గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డి కాలనీలో మురికి నీటి సమస్య పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన జనసేన పార్టీ నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని 1వ వార్డు కొండారెడ్డి కాలనీలో మురికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జనసేన పార్టీ రాయలసీమ ప్రోగ్రాం కమిటీ కో-కన్వీనర్ వెన్నపూస భరత్ రెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన జనసేన పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ తనుజాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో మురికి నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలంలో నీరు నిలవడం వల్ల దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డి.ఎస్.పి. ప్రసాద్, గ్యారేజ్ బాబావల్లి, హితీష్ రాయల్, సురేష్ చంద్ర, కులాయప్పతో పాటు టీడీపీ యువ నాయకుడు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డీఎస్సీలో జరిగిన అవకతవకపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గంలో నిరాహార దీక్ష - మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రంలో డీ.ఎ.స్సీ. లో జరిగిన అవకతవకలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో చేపట్టిన నిరాహార దీక్షలను చేపట్టడం జరుగుతున్నదని. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు. సిబిఐ తో డీఎస్సీలో జరిగిన దానిపై ఎంక్వైరీ చేయాలి. విద్యామంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని. చేపట్టిన నిరాహార దీక్ష రాజధాని నడిబొడ్డున విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో మాజీ మంత్రి మల్లాది విష్ణు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరంపై స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా తన అనుచరులతో శిబిరంపై బరితెగించి దాడులు చేసి. మల్లాది విష్ణు పై కోడిగుడ్లతో రాళ్లతో దాడి చేయడం చాలా మందికి గాయాలు కావడం జరిగింది. బొండా ఉమా ఒక గుండా గా రౌడీగా పోలీసుల సమక్షంలోనే టిడిపి గుండాలతో దౌర్జన్యం చేయడం జరిగింది. ఒక గంట ముందుగా పోలీసులకు మల్లాది విష్ణు స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా .తన అనుచరులతో వస్తున్నారని చెప్పినను పోలీసులు పట్టించుకోకపోవడంచాలా ఆశ్చర్యమేస్తుంది. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తున్నది . ప్రభుత్వం పైన ఎవరు విమర్శించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడం. అన్యాయంగా కేసులను బనాయించడం. న్యాయ స్థానాలు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేసిన . రాష్ట్ర పోలీసులకు ఎటువంటి మార్పు రాలేదు. ఈరోజు మాచర్ల, పొన్నూరు. రేపల్లె .అనంతపురం. తాడిపత్రిల. వేమూరు లో ఇంకా ఇతర ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ గూండాలు బరితెగించి వారిపై దాడులు చేయడం దీక్ష శిబిరాలను తొలగించడం జరిగింది. జరిగిన సంఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని నాగార్జున రెడ్డి అన్నారు.

## శ్రీ మద్దిమానుగురప్ప స్వామి గుడి భూమిని తిరిగి అప్పగించడం జరిగింది ఆలయ చైర్మన్ మల్లికార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో వెలసిన శ్రీ మద్దిమాను గురప్పస్వామి దేవస్థానం భూ వివాదానికి శుక్రవారం పరిష్కారం ఏర్పడిందని ఆలయ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఆలయ ఈవో కృష్ణయ్య శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి. కోడూరు మండలం మున్నెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 39 బి లో 2 ఎకరాల 23 సెంట్లు భూమిని బి. కోడూరు మండలానికి చెందిన రామచంద్రారెడ్డి వద్దనుండి బసిరెడ్డి నాగార్జున్ రెడ్డికి రిజిస్టర్ చేసినాడు అని తెలిసిన వెంటనే బద్వేల్ ఆర్డిఓ, ఆలయ ఏసీ శంకర్ బాలాజీ తో మాట్లాడి రామచంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి, వద్దనుండి ఆ భూమి రిజిస్టర్ క్యాన్సల్ చేయించి ఆ భూమిని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకున్నదని తెలియజేశారు. అలాగే 39 ఏ సర్వే నెంబరు 5 ఎకరాల 39 సెంట్లు, 124 6 ఎకరాల 40 సెంట్లు, 39 బి 2 ఎకరాల 23 సెంట్లు దేవాదాయ శాఖ భూమిగా గుర్తించి ఈరోజు ఆ భూమిలో దేవాదాయ శాఖ బోర్డులను నాటడం జరుగుతుందన్నారు. ఈనెల 19వ తేదీన ఆ భూములను లీజుకిచ్చి వాటిపై వచ్చే ఆదాయాన్ని దేవస్థానాన్ని అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధనరాజ్, బాల్ రెడ్డి, ఆలయ సిబ్బంది రామకృష్ణ, ప్రధాన అర్చకుడు వేణుమాధవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సుగవాసి ఆదేశాలతో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న టీడీపీ శ్రేణులు



ప్రజాభూమి, సిద్ధవటం: రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు ఆదేశాల మేరకు సిద్ధవటం మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని శాకరాజుపల్లి గ్రామ టీడీపీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముమ్మడిగుంటపల్లిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, రాజంపేట నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి కడితం రామమోహన్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ప్రజల సహకారంతోపార్టీని మరింతబలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనే లక్ష్మీనారాయణ, ఆనే రామచంద్రయ్య, మల్లెం పుల్లయ్య, ఏకసిరి నరసింహులు, కబడ్డీ శివ, అల్లం సూరి, సిద్ధవటం మండల టీడీపీ మాజీ యూనిట్ ఇన్‌చార్జి పుత్తా శివానంద, పుత్తా కిశోర్, మునిగళ్ల సుబ్బయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 08 ఆగష్టు 2026

## ప్రజల భద్రతే మా లక్ష్యం - ఏర్పేడు పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి సూచనలతో ఏర్పేడు మండల ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో ఏర్పేడు రేణిగుంట మార్గమధ్యంలో సీతారాంపేట దగ్గర ప్రజల భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఏర్పేడు పోలీసులు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాలు గురించి అదేవిధంగా మద్యపానం సేవించి వాహనం నడిపితే కలిగే అనర్థాలు గురించి తరువాత అతివేగంగా వాహనం నడపడం వలన కలిగే నష్టాలు గురించి ద్విచక్ర వాహనదారులకు ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ ముని చంద్ర, వాహనదారులకు మంచి సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ విధంగా ఏర్పేడు పోలీస్ సిబ్బంది ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న ఏర్పేడు పోలీసులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ ముని చంద్ర, పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం ఆడికృత్తిక పర్వదినాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం వల్లి దేవసేన సమేత



సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం మూలమూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనం కల్పించనున్నారు. ఈ తిరువీధి ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.

## బీజేపీ సీనియర్ నాయకులు తిరునామలి రూపేష్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు తిరునామలి



రూపేష్ బాబు జన్మదిన సందర్భంగా పలువురు బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ పదాధికారులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తిరునామలి రూపేష్ బాబు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. అలాగే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకుని, ప్రజలకు ఇంకా ఎక్కువ సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు నాగరాజు రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు భూపాల్ ఆచారి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితర బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని రూపేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే పరమావధిగా, పార్టీ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతున్న తిరునామలి రూపేష్ బాబు మరెన్నో జన్మదినాలు ఆయురారోగ్యాలతో, విజయాలతో జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు నెల్లటూరు విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు నెల్లటూరు విద్యార్థులు పి కౌశిక్ మరియు ఎస్. శ్రీహరి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఏ.పార్వతమ్మ తెలిపారు. వీరు ఆగస్టు 8వ 9వ తారీకులలో బాపట్ల లో జరిగే రాష్ట్రస్థా యి క్రీడా పోటీలలో పాల్గొంటారు. క్రికెట్ నందు ప్రతిభ చూపించిన విద్యార్థులను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామయ్య గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు కే విజయ మరియు పాఠశాల ఉపాధ్యాయులందరూ అభినందించారు.

## చేనేత కళ ఎంతో ప్రాముఖ్యమైనది

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు




చేనేత కళ ఎంతో ప్రాముఖ్యమైనదని, ప్రభుత్వాలు వీరికి రాయితీలను కల్పించి ఆదుకోవాలని ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ నిర్మల తెలియజేశారు. చేనేత కార్మికుల దినోత్సవం



సందర్భంగా రెడ్డపల్లిలోని చేనేత కార్మికులను వారు ఘనంగా సన్మానించారు. చిల్లకూరు మండలంలోని రెట్టపల్లి గ్రామంలో చేనేత కార్మికుల దినోత్సవాన్ని ఇన్నర్ వీల్ మరియు ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్నర్ బిల్ క్లబ్ ప్రెసిడెంట్ నిర్మల మాట్లాడుతూ...చేనేత కళ ఎంతో ప్రాముఖ్యమైనదని, ప్రభుత్వాలు వీరికి రాయితీలను కల్పించి ఆదుకోవాలని తెలియజేశారు. అనంతరం చేనేత కార్మికులను వీరు ఘనంగా సన్మానించి, చేనేత మగ్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సెక్రెటరీ విష్ణు వందన, ఎడిటర్ పవిత్ర, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ దివ్య, దీప,శశిరేఖ, స్థానిక టిడిపి నాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్- శ్రీ పద్మావతి హాస్పిటల్ నందు ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) పిడియాట్రిక్స్ మరియు గైనకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 07.08.2026వ తేది ఉదయం 10 గంటలకు శ్రీ పద్మావతి హాస్పిటల్ పిడియాట్రిక్స్ ఓ.పి విభాగం నందు "ప్రపంచ తల్లిపాల వారోత్సవం-2026" కార్యక్రమంను నిర్వహించనున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ప్రారంభించడం, తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం వల్ల శిశువు రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహద పడుతుందని తెలిపారు. తల్లిపాల ప్రోత్సాహానికి ప్రపంచ తల్లిపాల వారోత్సవం-2026 యొక్క ప్రధాన సందేశమైన "జీవితానికి సుస్థిరమైన ఆరంభానికి తల్లిపాలు - ఇప్పటికే ఫలితాలిచ్చిన చర్యలను మరింత బలోపేతం చేద్దాం" అనే




నినాదంతో వైద్యులు, నర్సులు, కుటుంబ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్విమ్స్ డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా॥ అలోక్ సచాన్ మాట్లాడుతూ ...తల్లిపాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం, వైద్య సంస్థలు, అంగన్‌వాడీ మరియు ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించడంలో తల్లిపాలే అత్యుత్తమ పెట్టుబడిగా పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, గర్భిణులు మరియు బాలింతలకు సరైన అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తల్లిపాల విజయవంతమైన కొనసాగింపుకు ఎంతో అవసరమన్నారు. పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ పునీత్ మరియు గైనకాలజీ విభాగాధిపతి డా॥ స్రవంతి మాట్లాడుతూ పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించి తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం, రోగనిరోధక శక్తి లభిస్తుందని తెలిపారు. తల్లిపాలను ప్రోత్సహించడం కుటుంబ సభ్యులు, వైద్యులు, సమాజం అందరి ఉమ్మడి బాధ్యత అని, ప్రతి తల్లికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో పాల్గొని విజేతలైన ఎంబిబిఎస్ , నర్సింగ్ విద్యార్థులకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి. కుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ లలిత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్, వల్లి, గైనకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రవల్లిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ సోన, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలలో స్మశానాలకి దారి ఏర్పాట్లు చేయండి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా గూడూరు లోని ఎమ్మార్వో కార్యాలయం ముందు శుక్రవారం రోజు గూడూరు పట్టణం మరియు గూడూరు రూరల్ పరిధిలో గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని,వాటిని వెంటనే పరిష్కరించాలని, కె.వి.పి.ఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం,సి.ఐ.టి.యు నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ గూడూరు రూరల్ మండలం పరిధిలోని కాంద్ర, వెంకటేసుపల్లి,తిమ్మసముద్రం, వేములపాలెం, విందూరు, కొండాగుంట, వెడిచెర్ల,చెన్నూరు లోని జగనన్న కాలని, శెట్టి గారి తోట, మరియు పైన తెలియజేసిన గ్రామాల లోని దళితవాడలలో స్మశానాలకి దారి ఏర్పాట్లు, మరికొన్ని గ్రామాల్లో అసలే స్మశానాలు లేకపోవడం మరి కొంతమంది






స్మశానాలకు పోవు దారులను ఆక్రమించుకోవడం వాటికి ప్రహరీ గోడ లేకపోవడం దళితులకు కర్మకాండలు జరుపుకునేందుకు భవనాన్ని నిర్మించాలని, పక్కా ఇల్లు, ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ,వీధిలైట్లు హరిజనవాడలలో రోడ్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పడమర గూడూరు జక్కా వెంకయ్య శ్రామిక నగర్ లోని పబ్లిక్ మురికి కాలువకు అడ్డంగా కట్టిన గోడను తొలగించాలని, అలాగే కాలనీకి పోయే దారిలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలని,గూడూరు పట్టణంలో గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని,అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తేవాలని, గూడూరు ఒకటో పట్టణం నుండి రెండవ పట్టణం నకు కలుపు "ఫ్లై ఓవర్ బ్రిడ్జి" ఎంతోకాలంగా ఆగి ఉంది. వెంటనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని. గూడూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రజలు ప్రయోజనార్థం తిరుమలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని, అలాగే బస్టాండ్ లో రాత్రి వేళల్లో కరెంటు సదుపాయం కల్పించాలి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనము డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ పక్కన శంకుస్థాపన చేసి ఉన్నారు దానిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఎమ్మార్వో ఆర్.వి.ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి స్మశానాల ఆక్రమణ పరిశీలించి, సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ అధ్యక్ష,కార్యదర్శులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.నారాయణ, గోవింద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జోగి.శివకుమార్,సి.ఐ.టి.యు గూడూరు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పామంజి మణి, బి.వి.రమణయ్య, సుకన్య, సిద్దమ్మ,గుర్రం రమణయ్య,సి. హెచ్. రమేష్,ఎస్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో విద్యార్థులు మొదటి అడుగు... రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఏఐఎస్ఎఫ్

### -స్పోర్ట్స్ కోటా పేరిట అర్హత లేని వారికి ఇచ్చిన డీఎస్సీ ఉద్యోగాలను వెంటనే తొలగించాలి.

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రెండవ రోజు 'ఏపీ' రిలే నిరాహార దీక్ష. రెండవ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మరియు విద్యార్థిని విద్యార్థులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం 'మెగా డీఎస్సీ' అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని హడావుడి చేశారు. కానీ తీరా చూస్తే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పోస్టులను అంగట్లో సరుకుల్లా పంచిపెట్టారు. మరి ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో కనీసం పతకాలు సాధించకపోయినా, 'ఛాంపియన్స్' పేరుతో టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు. కనీసం ఇంటర్ కూడా పాస్ అవ్వని వారికి నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత దారుణం. అర్హత ఉన్నవారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రధాన డిమాండ్ అంతేగానీ ఉన్నవారిని తొలగించాలన్నది మా ఉద్దేశం కాదు. గతంలో మన జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం. కానీ నేడు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా కూర్చోబెడితే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుంది.





డీఎస్సీ నియామకాల్లో జరిగిన ఈ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి ..బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2024 ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గత 2014లోనూ ?2,000 ఇస్తామని చెప్పి, 2019 ఎన్నికల 4 నెలల ముందు తూతూ మంత్రంగా ఇచ్చి మోసం చేశారు. నేడు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉన్నారు. 20 లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 60 కోట్లు అలాగే సంవత్సరానికి 720 కోట్లు అలాగే ఈ రెండున్నర సంవత్సరాలకు గాను దాదాపు 2000 కోట్లు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. అలాగే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన నిధులు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ బకాయిలను వెంటనే చెల్లించాలి. జగనన్న హయాంలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు 86% పూర్తయ్యాయి. మిగిలిన 14% పనులు పూర్తి చేసి,మొత్తం తామే చేశామని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజలను ఎంత మభ్యపెట్టాలని చూసినా, అది జగనన్న కట్టించిన ఎయిర్‌పోర్ట్ అనే నిజం ప్రజలకే కాకుండా ప్రధాని మోదీ గారికి కూడా తెలుసు. జగనన్నకు ప్రజలకు మంచి చేయడమే తెలుసు కానీ మోసం చేయడం తెలియదు. మేము ప్రజలకు మంచి చేయడంపైనే దృష్టి పెట్టాం తప్ప ప్రచారం చేసుకోవడం మాకు రాలేదు. కానీ టీడీపీ ప్రభుత్వం ఏ మంచి చేయకపోయినా, ఏదో చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంలోనే కాలం గడుపుతోంది. వైఎస్సార్సీపీ పాలనలోని 5 ఏళ్లలో 2 ఏళ్లు కోవిడ్ వంటి క్లిష్ట సమయం ఉన్నప్పటికీ, మిగిలిన 3 ఏళ్లలో ప్రతి నెలా ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చాం తప్ప ఎప్పుడూ మోసం చేయలేదు. కానీ నేడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పూర్తిగా మూలనపడింది. డీఎస్సీ అభ్యర్థులకు, విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి స్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, అడ్వకేట్ దశరథ రామిరెడ్డి,తొట్టంబేడు మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవ నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేణిగుంట మండల ఎంపీపీ అత్తురూ హరి ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య, ఏర్పేడు మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ రమణయ్య యదవ్, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కోగిల సుబ్రహ్మణ్యం, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్రా సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాషా, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, గోరా, విద్యార్థి విభాగ అధ్యక్షులు బంగారు దిలీప్, యువత విభాగ అధ్యక్షులు సూర సురేష్, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరులు నాయుడు, సురేంద్ర యాదవ్, ముని కృష్ణ రెడ్డి, ఒఎ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, నాగరాజు రెడ్డి, మున్నా రాయల్, బులెట్ జయశ్యాం రాయల్, ప్రకాశం పంతులు, దయాకర్ రెడ్డి, ఉత్తరాజి శరవణ కుమార్, మునిశేఖర్ రెడ్డి, అస్లాం, జులేష, డా.శివశంకర్, సుమతమ్మ, మెహబూబ్ బాషా, షరీఫ్, సాగీరా బీ, షర్మిల ఠాగూర్, బత్తి శెట్టి, శివ ఏర్పడు, మస్తాన్, వయ్యాల మనోహర్ రెడ్డి కాపులూరి వెంకీ, లాలపేట మల్లి మొదలియర్, పర్వీన్, రాజ్యలక్ష్మి, భారతమ్మ, గుణ, పసల యుగంధర్, ధన, మనోహర్, మమతమ్మ, తిరుపాల్, టి మోహన్ రెడ్డి, లోకనాద రెడ్డి, భాస్కర రెడ్డి, శివ, బత్తయ్య, నరసింహ నాయుడు,సునీల్ రెడ్డి,మహీధర్ రాయల్, కళ్ళతురు దినేష్ రెడ్డి, కందాటి వినీత్ రెడ్డి, యాకుబ్, దివ్య కాంత్, సుహేల్, ఇర్ఫాన్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం అక్రమ కేసులకు కోర్టు వాయిదాలకు తిరుగుతున్న టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



శుక్రవారం అక్రమ కేసుల్లో కోర్టు వాయిదాకి హాజరైన తెదేపా నాయకులు ఆ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీ అక్రమ అరెస్టు చేసిన సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాపై అక్రమంగా అప్పటి వైసిపి ప్రభుత్వం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 307 కేసులను నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది అన్నారు దానికి సంబంధించినటువంటి శ్రీకాళహస్తి జిల్లా కోర్టు వాయిదా కు ఈరోజు హాజరవడం జరిగింది మరి అధికారంలో అధికారంలో ఉన్న చట్టం మీద న్యాయం మీద ఉన్న గౌరవంతో కోర్టు వాయిదాలకి మేము హాజరవుతున్న అనే విషయాన్ని గురువారెడ్డి తెలియపరిచారు అన్నారు మరి అన్యాయంగా అక్రమ కేసులు నమోదు చేసినటువంటి వ్యక్తులు ఆనాడు పాలించారు అని అన్నారు కోర్టుకు హాజరైన వారిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ పార్టీ నాయకులు వినయ్ కష్టమనాయుడు సుజిత్ సన్నీ డియోల్ బషీర్ సుదర్శన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి రామకృష్ణ సలీం తదితరులు ఉన్నారు.

## చేనేత వస్త్రాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక ఆర్డిఓ అరుణ్ కుమారి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



చేనేత వస్త్రాలు మన సంస్కృతి సాంప్రదాయాన్ని తెలియజేస్తాయని నేటి తరంవారు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని చేనేత వస్త్రాలు నాణ్యతగా బాగుంటాయని గూడూరు ఆర్డీవో అరుణకుమారి వెల్లడించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ మరియు టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత రంగంలో జాతీయస్థాయిలో రాష్ట్రపతి ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డిఓ అరుణకుమారి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు చేనేత వస్త్రాలను పరిశీలించారు ఆర్డీవో అరుణకుమారి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు నాణ్యతగా చేతితో ఎంతో అందంగా తయారు చేస్తారని ఎంతో నాణ్యతగా ఉంటాయని అన్నారు బ్రిటిష్ కాలంలోనే స్వదేశీ వస్త్రాలనే వినియోగించాలని పోరాటం జరిగిందని గుర్తు చేశారు చేనేత కార్మికులు మంచి దుస్తులను తయారు చేసి మన ప్రాంతం నుండి జాతీయస్థాయికి అవార్డుకు ఎంపిక కావడంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు నేటితరం వారు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని సూచించారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మస్తాన్ మాట్లాడుతూ టాటా ట్రస్ట్ కొన్ని సంవత్సరాలుగా చేనేత కార్మికుల తయారు చేస్తున్న వస్త్రాలను మార్కెటింగ్ ఎలా చేయాలి సోషల్ మీడియా ఎలా వినియోగించుకోవాలో కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ,విశ్వక్సేనారెడ్డి హెచ్ ఓ డి ఈశ్వర్ రెడ్డి,టీం మెంబర్స్ వంశీ, సందీప వర్దేశ్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# “ప్రతి ఇంటికి - ప్రతి కుటుంబానికి ప్రభుత్వం” లక్ష్యంతో యాదవాస్ విలేజ్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నియోజకవర్గంలోని క్లస్టర్-5, వార్డు-1, యాదవాస్ విలేజ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో “ఇంటింటికి తెలుగుదేశం” డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు డాక్టర్ పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులతో మమేకమై ప్రభుత్వ పథకాల అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రజల సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు. “ప్రతి ఇంటికి -- ప్రతి కుటుంబానికి ప్రభుత్వం” అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శక, ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల గడప వద్దకే ప్రభుత్వం చేరుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, రాష్ట్ర సెక్రటరీ కుమారమ్మ, ఏపీ నాయి బ్రాహ్మణ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రుద్రకోటి సదాశివం, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, పార్లమెంట్ సెక్రటరీ రేవతి, సింగిల్ విండో చైర్మన్ నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు నరేంద్ర, నరసింహ, క్లస్టర్ నాయకులు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనసేన వినతులపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## - ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు.

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

: గూడూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలను జనసేన పార్టీ నాయకులు శుక్రవారం కూటమి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గూడూరు జనసేన పార్టీ నాయకులు తీగల చంద్రశేఖర రావు మరియు కె.మోహన్ కోరారు. జనసేన పార్టీ వినతులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. గూడూరు పరిధిలోని పలు దేవస్థానాల్లో ఆర్థిక నిర్వహణకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, రికార్డుల్లో నమోదైన ఆర్థిక లావాదేవీలు, ఆదాయ--వ్యయ వివరాలు, నిధుల వినియోగంపై సమగ్ర, స్వతంత్ర విచారణ చేపట్టాలని జనసేన పార్టీ కోరింది. అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అలాగే గూడూరు మండలంలోని వ్యవసాయ పొలాలకు అనుసంధానంగా అవసరమైన ప్రాంతాల్లో గ్రావెల్ రోడ్లు మంజూరు చేసి నిర్మించాలని, రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు, వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేసేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వాకాడు మండలంలోని కొండాపురం పంచాయతీలో సరైన డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఇదే సందర్భంగా గూడూరు పట్టణం, చిలుకూరు మండలంలో తాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని, పలు ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని జనసేన పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, దెబ్బతిన్న డ్రైనేజీ కాలువలను మరమ్మతు చేసి, అవసరమైన చోట్ల కొత్తగా నిర్మించాలని కోరారు. వీటిపై కూడా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఏఎంసీ డైరెక్టర్ కృష్ణమ్మ, జనసేన పార్టీ నాయకులు నవీన్, సాయికిరణ్, మునిశేఖర్, వెంకటేశ్వర్లు, కార్తీక్, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే శిశువుకు తొలి టీకా..ఆరోగ్యానికి శ్రీరామరక్ష!

- అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాల ముగింపు
- తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన.శిశు ఆరోగ్యం,పోషణపై వైద్య సిబ్బంది సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి అమృతాహారం,ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన పునాది అని అంగన్‌వాడీ సిబ్బంది పేర్కొన్నారు ప్రాజెక్టు పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో ఐ సి డి ఎస్ గూడూర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. వారోత్సవాల చివరి రోజును పురస్కరించుకుని తల్లిపాల ఆవశ్యకత,శిశువుల ఆరోగ్య పరిరక్షణ, తల్లీబిడ్డల పోషణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు,వైద్య సిబ్బంది తల్లులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలు అందించడం,తొలి ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి లభిస్తాయని వివరించారు.తల్లిపాలు బిడ్డ శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.అదేవిధంగా తల్లులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు పరిశుభ్రత పాటించాలని సూచించారు.బిడ్డ ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం,ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తల్లిపాలపై అపోహలను తొలగించి,ప్రతి తల్లికి శాస్త్రీయ అవగాహన కల్పించడమే తల్లిపాల వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని సిబ్బంది తెలిపారు.తల్లి ఆరోగ్యం--బిడ్డ ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉన్నందున గర్భిణులు, బాలింతలు,చిన్నారుల సంక్షేమంపై అంగన్‌వాడీ కేంద్రాలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,వైద్య సిబ్బంది, తల్లులు తదితరులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతన్నా మీ కోసం - ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించే దిశగా రైతులకు సలహాలు, సూచనలు-జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి డివిజన్, ఏర్పేడు మండల పరిధిలోని దుగ్గిపేరి రెవెన్యూ పరిధిలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎల్ నినో – ప్రభావం నివారణ ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు డిప్యూటి ప్రాజెక్ట్ డైరెక్టర్, షణ్ముగం జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి, ఏడిఏ. ధనుంజయ రెడ్డి శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) . పి. రమేష్ రెడ్డి తో కలిసి హాజరవటం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే రోజులలో రైతులు ఎల్ నినో ప్రభావాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయంపై సమగ్రంగా రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రైతులు పీ.ఎం.డీ.ఎస్. పద్ధతి ద్వారా వివిధ రకాల విత్తనాలను ఎలా ఫెర్టిలైజేషన్ చేసుకోవాలో ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో రైతులకు చూపించారు. దీనిద్వారా భూమిని వచ్చదనంతో కప్పి ఉంచబడటం వలన ఎండ తీవ్రత నుండి భూతాపాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. రైతులు కూడా కొంతవరకు ఆదాయాన్ని పొందవచ్చునని, అలాగే పశువులకు మేత కూడా పొందవచ్చునని వివరించారు. గడిచిన మే, జూన్, జూలై మాసాలలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయినదని, తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఎద్దడి నెలకొని ఉందని , వీటితోపాటు ఎండ తీవ్రత, గాలి వేగం అధికంగా ఉండుట చేత వరి పంట పొలాలు ఎండు ముఖం పట్టాయని తెలిపారు. ప్రస్తుతం పిలక దశలో ఉన్న పంట కన్నా కోత దశలో ఉన్న పైరుకు మొదటి ప్రాధాన్యతగా సరైన నీటి తడులను అందించి పంట దిగుబడిని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రాబోవు ఆగస్టు సెప్టెంబర్ నెలలలో కూడా ఆశించిన స్థాయిలో వర్ష సూచన లేవని ఇదివరకే భారత వాతావరణ శాఖ ప్రకటించిందని కావున రైతులు తక్కువ నీటిని వినియోగించుకొని, బెట్ట పరిస్థితులను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలైన కంది, జొన్న వంటి పంటలను సాగుచేసుకోవాలని రైతులకు సూచించారు. కావున రాబోయే రబీ సీజన్ యందు రైతులు వరి పంటనే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని, సస్యరక్షణ పద్ధతుల ద్వారా మేలైన దిగుబడులను సాధించుకోవచ్చునని తద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్ యందు పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన కింద రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు వరి పంటకు ఎకరాకు 160 రూపాయలు చెల్లించి భీమా చేయించుకోవాలని తెలియజేశారు. గ్రామ యూనిట్ కింద ఇన్సూరెన్స్ ఎంపిక చేయటం జరుగుతుంది కాబట్టి రైతులు ఇన్సూరెన్స్ లబ్ధి పొందే అవకాశం ఉందని సూచించారు. గడువు సమీపిస్తున్నందున ఇంకా ఇన్సూరెన్స్ చేసుకొని రైతులు త్వరితగతిన అప్లై చేసుకోవాలని ఈ స్కీమ్ కు ఆగస్టు 15 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో . సాగరిక, మండల వ్యవసాయ అధికారి ఏర్పేడు, ఏఈఓ వినీత్, రైతు సేవా కేంద్రం సిబ్బంది భరత్, తేజస్విని, రంగయ్య, వారి సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగినది.





# ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పూల చంద్రశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడుగా గూడూరు పట్టణానికి చెందిన పూల చంద్రశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేయడంతో పలువురు నాయకులు చంద్రశేఖరును సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ట్రేడ్ ఐఎన్టియుసి లో పనిచేస్తున్నామని కార్మికుల సమస్యల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉందని సమాన పనికి సమాన వేతనం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణారావు, ,బ్రహ్మయ్య, శ్రీనివాసులు ,రాజు ,తదితరులు పాల్గొన్నారు



# తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,


తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యమని ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ నిర్మల తెలియజేశారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇన్నర్ వీల్ మరియు ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఇన్నర్ వీల్ మరియు ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ మరియు ఆంధ్ర మహిళా మండలి ప్రెసిడెంట్లు నిర్మల, డాక్టర్ రోహిణి మాట్లాడుతూ...తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యమని, పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల శిశువుకు ఎంతో ఆరోగ్యమని, తల్లిపాలు పట్టించడం వల్ల బిడ్డకు,తల్లికి మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయని, బాలింతలు పౌష్టికాహారం చేసుకుంటూ జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్ షరీన, ఎడిటర్ పవిత్ర, సెక్రటరీ విష్ణు వందన, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# యోగుల పర్వతంలో శ్రీ జ్ఞాన కుమారస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో ఆడి కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి సమీపంలోని పవిత్ర క్షేత్రమైన యోగులపర్వతంలో జ్ఞాన కుమారస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జ్ఞాన కుమారస్వామికి విశేష పూజలు, హారతులు నిర్వహించి భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. సుమారు 50 మంది భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భక్తి పారవశ్యంలో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ మహా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ, ఆడి కృత్తిక రోజున కుమారస్వామిని ఆరాధించడం ద్వారా జ్ఞానం, ధైర్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని, సనాతన ధర్మ సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, స్వచ్ఛంద సేవకులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఎలినినో ప్రభావాన్ని అధిగమించే దిశగా రైతులకు సలహాలు సూచనలు




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు మండలం వెందోడు రైతు సేవాకేంద్రం పరిధిలోని కాంద్ర గ్రామములో 2026 ఖరీఫ్ సీజన్లో నెలకొన్న ఎల్నినో పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నా మీకోసం ! – ఎల్నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక పేరుతో సమగ్ర క్షేత్రస్థాయి ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గూడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. గోపి నాయక్ , నాచురల్ ఫార్మింగ్ జిల్లా యాంకర్ పర్సన్ రవి చంద్రప్రసాద్ , గూడూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సురేష్ , గూడూరు మండల వ్యవసాయ అధికారి వి.రమేష్, ఉద్యాన అధికారిణి యన్.సునీత పాల్గొని ఎల్నినో ముందస్తు అంచనాల నేపద్యం లో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వర్షాభావ పరిస్థితులను , బెట్టను తట్టుకొనే ప్రత్యామ్నాయ పంటలను , తక్కువ కాల పరిమితి గల రకాలను ఎంపికచేసుకోవాలని తెలియజేశారు.క్షేత్రస్థాయిలో ఏవైనా నీటి ఎద్దడి పరిస్థితులు ఉన్నచో వాటికి తగు నివారణ చర్యలు , పంటను కాపాడుకొనేందుకు తక్షణమే ఇవ్వవలసిన నీటి తడులను , విత్తన గుళికలు , ప్రతికూల వాతావరణ మార్పులకు అనుగుణంగా వేసుకోవలసిన ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటల సాగు , పంట నిర్వహణ వంటి పరిష్కార చర్యలు సూచించడం జరిగింది.నిమ్మ రైతులు తప్పనిసరిగా నీటిని పొదుపు చేయడానికి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని అవలంభించాలని తెలిపారు. అనంతరం ఈ ఎల్నినో అవగాహన పై ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శంకరయ్య, నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు...

# నెల్లిపూడి జలసిద్దేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీలోని శ్రీ జలసిద్దేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకుశ్రీకారం చుట్టారు.ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ సీజీఫ్ నిధుల ద్వారా మొత్తం 1 కోటి 17 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఇందులో గ్రామస్తులు మరియు దేవాదాయ కాంట్రిబ్యూషన్ గా 23 లక్షల 40 వేలు ప్రభుత్వానికి చెల్లించారు. మిగతా 93 లక్షల 60 వేలు ఎండోమెంట్ శాఖ నుంచి మంజూరు చేసింది.ఈ కార్యక్రమము నెల్లిపూడి పంచాయతీ బాలకృష్ణయ్య శెట్టి ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ ఈఓ ప్రసాద్ సమక్షంలో మీడియాకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ముఖ్య నాయకుడు హరీష్ నాయుడు,మధు రెడ్డి,కస్తూరయ్య పాల్గొన్నారు.పాత దేవాలయాన్ని ఆగస్టు 9తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు డెమోలిష్ చేసేందుకు ముహూర్తాన్ని నిర్ధారించినట్లు ఈఓ ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించి రెవెన్యూ,పోలీసు శాఖలకు,మీడియా వారికి మరియు గ్రామస్తులకు సమాచారం అందించామని చెప్పారు.డెమోలిష్ అనంతరం వెంటనే కొత్త ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.



# లో వోల్టేజ్ సమస్యలకు పరిష్కారం

## నూతన స్తంభాలు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో మెరుగైన విద్యుత్ సేవలు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేత కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పాతబడిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో చాలా కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న లో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించి, అధిక లోడ్‌ను తగ్గించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. విద్యుత్ లైన్ల పునరుద్ధరణ, దెబ్బతిన్న స్తంభాల మార్పిడి, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయిఈ పనులుపూర్తయిన అనంతరం విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 08 ఆగష్టు 2026


## మెత్,డ్రగ్స్ కేసులో ముద్దాయి అరెస్టు చేసిన రేణిగుంట పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
తిరుపతి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రేణిగుంట డి.ఎస్.పి. వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.జయచంద్ర , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. శ్రీనివాసులు తమ సిబ్బంది తో కలసి గతం లో అరెస్ట్ అయిన ఏ-1: తెల్ల గుణశేఖర్, ఏ-2: ఎస్. అశ్విన్ కుమార్,ఏ-3: పదమల రాహుల్ యాదవ్ వారు చెప్పిన నేర ఒప్పు మేరకు నాల్గవ ముద్దాయి అయిన గౌడుగు చింత వినోద్ కుమార్ అను అతనిని ఈ దినం 07 -08 -2026 ఉదయం రేణిగుంట మండలం, రమణ విలాస్ సర్కిల్ లోని శ్రీకాళహస్తి కి వెళ్ళే రోడ్డు సమీపంలో వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించగా ప్రాథమిక విచారణలో నిందితుడు బెంగుళూరులోని నివాసం ఉంటూ రాపిడో తొలుకుంటూ తనకి (వాట్సాప్) ద్వారా పరిచయం అయిన బెంగుళూరు లో నివాసం ఉన్న నైజీరి దేశానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు (ఎం డి ఎం ఏ) (మెత్) డ్రగ్స్ కొనుగోలు చేసి, తిరుపతి లో తనకు తెలిసిన స్నేహితుడు అయిన గుణశేఖర్ కు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసులో డ్రగ్స్ సరఫరా చేసిన వ్యక్తులు, వారి నెట్వర్క్ మరియు ఇతర ప్రమేయం



ఉన్న వారి వివరాలపై ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితుడు అయిన గౌడుగు చింత వినోద్ కుమార్, ను ( ఎన్ డి పి ఎస్ యాక్ట్) 1985 ప్రకారం గతం లో నమోదు అయిన కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో పాల్గొన్న సిబ్బంది మురళి, రమేష్, రాజా శేఖర్, శ్రీను, గౌరి నాయుడు, బాలుష, చలపతి వారిని ఎస్ పి ఎల్ సుబ్బారాయుడు అభినందించి రివార్డులు ప్రకటించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోందని, ప్రజలు మరియు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని రేణిగుంట పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని రేణిగుంటపోలీసులు తెలిపారు.

## గాజులమండ్యం శ్రీబాలసుబ్రమణ్యేశ్వర క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ఆడికృతిక వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మండ్యం గ్రామంలోని శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడికృతిక మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా రకరకాల పుష్పాలతో ఆలయ ప్రాణంగానాన్ని అలంకరించి, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొంది. అనంతరం స్వామివారికి మహా కర్పూరమంగళహారతి లు సమర్పించి,భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఆడికృతిక మహోత్సవాలను పురస్కరించుకుని గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొంది మొక్కులు తీర్చుకున్నారు. ఆడి కృత్తిక విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ అర్చకులు, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు విశేషంగా పాల్గొన్నారు అని ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తెలిపారు.





## నాయుడుపేటలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)
నాయుడుపేట పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ పట్టణ ఏ ఈ ఎన్. శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట టౌన్ 33/11కేవీ సబ్ స్టేషన్ మరియు తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్,జువ్వల పాలెం 33/11కేవీ సబ్ స్టేషన్ల లోని అన్ని సబ్ స్టేషన్లు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలియజేశారు.నాయుడుపేట పట్టణం సబ్ స్టేషన్,తుమ్మూరు సబ్ స్టేషన్,జువ్వలపాలెం సబ్‌స్టేషన్‌ల పరిధిలో నాయుడుపేట పట్టణ పరిసరాల ప్రాంతాలల్లోని ప్రజలు,వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించగలరని కోరారు.



## సూపర్ సిక్స్ తో ప్రజలు సంతృప్తి - టిడిపి నేతలు

### ఇంటింటికీ టిడిపి - కూటమి పథకాలు వివరణ

ప్రజాభూమి,పులివెందుల
సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి అన్నారు.మల్లికార్జున పురంలో 'ఇంటింటికీ తెలుగుదేశం'కార్యక్రమంలో ఆయన,మండల టిడిపి అధ్యక్షుడు మార్తల జగన్మోహన్ రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 2 ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అని విమర్శించారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేఖర్, జయరామిరెడ్డి, అల్లిబాబు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### -నషా ముక్త యువ వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మాదక ద్రవ్యాల మత్తు నుంచి దేశ యువతకు విముక్తి కల్పించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలయేసు డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారులు అశ్వత్థ నారాయణ, హరీష్ పిలుపునిచ్చారు. బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ సౌజన్యంతో శుక్రవారం 'మాదక ద్రవ్యాల మత్తు నుంచి భారతదేశ యువతకు విముక్తి' అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నషా ముక్త యువ వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించి, వాటికి దూరంగా ఉండడంతో పాటు సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు తేజస్విని, కవిత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి - న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

### వైఎస్ఆర్సిపి తొండూరు మండల యువ నాయకులు ఆది కేశవరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని వైకాపా తొండూరు మండల యువ నాయకులు ఆది కేశవ రెడ్డ స్పష్టం చేశారు. పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదురుగా జరుగుతున్న రెండో రోజు రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. నియామకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి అందించాలనిలి కోరారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైకాపా ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వం మెగా డి ఎస్ సి పేరుతో యువతను, సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారు : యాదమరి మండలం లో రెండో రోజు రిలే నిరాహార దీక్ష

ప్రజాభూమి ప్రతినిధి బంగారు పాల్యం,
చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలంలో డి ఎస్ సి అక్రమ నియామకాలపై నిరసనగా పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఎం. సునీల్ కుమార్ఆధ్వర్యంలో, జడ్పి వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో యాదమరి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టింది. ఈ దీక్షకు మాజీ మంత్రి, రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమాన కరుణాకర్ రెడ్డిసంఘీభావం తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ లో జరిగిన అవకతవకలపై వెంటనే సిబిఐ తో నిష్పాక్షిక విచారణ చేపట్టి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి బకాయిలు చెల్లించాలి,ప్రతి నిరుద్యోగికి నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్కొక్కరికి సుమారు ?90,000 బకాయి పడిందని, వెంటనే బకాయిలు చెల్లించాలని లేదా ఈ నెల నుంచైనా ప్రతి నెల ?3,000 చెల్లించడం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను పూర్తిగా మోసం చేసిందని ఆరోపించారు.భూమాన కరుణాకర్ రెడ్డిమాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా యువత తీవ్రంగా మోసపోయారని విమర్శించారు. మహిళలకు 1,500 ఏమైంది,18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు ప్రతి నెల 1,500 ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఒక్క మహిళకు కూడా ఇవ్వలేదు పెన్షన్ హామీ ఏమైంది? 50 ఏళ్లు దాటిన ఎస్సీ , ఎస్టి , బీసీ , మైనారిటీలకు పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదు. కొత్త పెన్షన్లు ఎక్కడ? వైఎస్ జగన్ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు తప్ప, కొత్తగా ఏ ఒక్క గ్రామంలో అయినా ఒక్క కొత్త పెన్షన్ మంజూరు చేశారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.డాక్టర్ ఎం. సునీల్ కుమార్ మాట్లాడుతూ: డీఎస్సీ దగా హామీలు... దగా ప్రభుత్వం" డీఎస్సీ నుంచి నిరుద్యోగ భృతి వరకు, మహిళల హామీల నుంచి పెన్షన్ల వరకు ప్రతి విషయంలో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ఇదేనని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు వైఎస్ ఆర్సిపి ముందు నిలిచి ప్రభుత్వాన్ని నిలదీస్తుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా, ఐదు మండలాల కన్వీనర్లులి పాలేరు రామచంద్రారెడ్డి, ఐరాల బుజ్జిరెడ్డి, పూతలపట్టు సుధాకర్ రెడ్డి, తవణంపల్లి హరినాధ రెడ్డి, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి యాదమరి ఎంపిపి సురేష్, తవణంపల్లి ఎంపిపి ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి భారతి మధుకుమార్ తో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువజన, విద్యార్థి, విద్యార్థులు మహిళా విభాగాల ప్రతినిధులు గ్రామస్తులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినారు



## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు సిద్ధమా...

### -చిత్తశుద్ధి ఉంటే.. కూటమి ప్రభుత్వం ముందుకు రావాలి -రెండో రోజు రిలే దీక్షలో దీపిక వేణురెడ్డి సవాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్
డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐతో స్వతంత్ర, సమగ్ర విచారణకు సిద్ధం కావాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి సవాల్ చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని సద్భావన సర్కిల్ వద్ద కొనసాగిన దీక్షల్లో హిందూపురం రూరల్ మండలానికి చెందిన వైసీపీ నాయకులు పాల్గొన్నారు. దీక్షలకు వైకాపా న్యాయ విభాగం న్యాయవాదులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత కన్నీళ్లకు న్యాయం జరిగే వరకు, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా లభించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీఎడ్ పూర్తి చేసిన వేలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూశారని దీపిక తెలిపారు. ఉద్యోగమే జీవిత లక్ష్యంగా భావించి, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత ఆశలను ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీలో పారదర్శకత, ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వం రాజకీయ జోక్యంతో నియామక ప్రక్రియను కలుషితం చేసిందని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హత లేని టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు కట్టబెట్టారని దీపికా వేణురెడ్డి ఆరోపించారు. అర్హత కలిగిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. ఆరోపణలపై ప్రభుత్వం నిజాయితీగా ఉంటే సీబీఐ విచారణకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలోనే అక్రమాలు చోటుచేసుకుంటే దాని ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి వచ్చిన ప్రతి ఆరోపణపై తక్షణమే సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని దీపిక డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నిరుద్యోగ భృతి అంశాన్ని కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకునే వరకు, విద్యార్థులు-నిరుద్యోగ యువత హక్కుల కోసం వైసీపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దీపిక వేణురెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీఎస్సీ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించి పారదర్శకంగా విచారణ జరిపించాలని మరోసారి డిమాండ్ చేశారు. రిలే దీక్షలకు న్యాయవాదులు వన్నూరప్ప, కదిరిష్ తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీక్షలో వైసీపీ నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, షేక్ బాషా, భారతి రెడ్డి, అంజన్‌రెడ్డి, రాము, నాగమణి, షాజియా, దేవరాజ్, అయూబ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనందగిరి క్షేత్రానికి పట్టువస్త్రాల సమర్పణ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి...!

### -చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట వచ్చిన కుటుంబ సభ్యులు....

ప్రజా భూమి ప్రతినిధి, పాకాల ( చంద్రగిరి)
తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 78వ ఆడికృతిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఆడి కృత్తిక మహోత్సవం సందర్భంగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పాకాల మండలం ఊట్లవారిపల్లి వద్దనున్న ఆనందగిరి క్షేత్రానికి శుక్రవారం సంప్రదాయబద్ధంగా చెవిరెడ్డి కుటుంబీకులు పట్టువస్త్రాలు సమర్పించారు.తుడా మాజీ చైర్మన్,చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రతి ఏడాది ఆడి కృత్తిక మహోత్సవంకు తుమ్మలగుంట నుంచి ఆనందగిరి క్షేత్రానికి పట్టువస్త్రాలు సమర్పించడం చెవిరెడ్డి కుటుంబ ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు ఆయన తల్లి చెవిరెడ్డి లక్ష్మీ,సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న చెవిరెడ్డి కుటుంబానికి దేవస్థాన అధికారులు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసి సారె సమర్పణలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలం దరికీ ఆడి కృత్తిక మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఏడాది తమ కుటుంబం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.శ్రీవల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి వస్త్ర సమర్పణ చేసే అవకాశం తనకు లభించడం తమ అదృష్టం గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించినట్టు వెల్లడించారు.కార్యక్రమంలో పాకాల మండలంకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.





## పనభాకం జయరాం జన్మదిన వేడుకలలో పాల్గొన్న జనసేన కార్యకర్తలు.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
జనసేన నాయకుడు జయరాం జన్మదిన వేడుకలు శుక్రవారం సామాజిక సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన లిఅన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు గ్రామస్థులు, అభిమానులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సేవకులు, యువ నాయకులు, అభిమానులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హాజరై జయరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ, తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల ఆశీస్సులు మరియు అభిమానంతో సమాజ సేవలో మరింత బాధ్యతతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.





## శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న చిత్తూరు జిల్లా ఎస్పీ త్రిషాద్ డుడి దంపతులు..!

### ఎస్పీ దంపతులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని,తనయుడు పులివర్తి వినీల్ బాబు..

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల :(చంద్రగిరి)
తిరుపతి జిల్లా పాకాల మండలం ఊట్లవారిపల్లిలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి వారి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు 4వ రోజు శుక్రవారం అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన చిత్తూరు జిల్లా ఎస్పీ త్రిషాద్ డుడి దంపతుల కు ఎమ్మెల్యే పులివ ర్తి నాని,పులివర్తి వినీల్ బాబు,ఈవో యువరాణి,ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు,ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఘన స్వాగతం పలికినారు.వారికి దగ్గ రుండి దర్శన ఏర్పాట్లు చేయించి,తీర్థప్రసాదాలు అందించి,జ్ఞాపకను బహుకరించారు.వేద పండితుల ఆశీర్వచనం చేశారు.ఉదయం పాల కావిడి పాలాభిషేకం,స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఊంజల సేవ శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆముదపాకల శ్రీహరి నాయుడు,ఆముదుపాకుల ఆదికేశవుల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా 2026 అనంత స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ అండర్ -14 క్రీడా పోటీలు

## -మండల అధికారులు టిడిపి నాయకులు









ప్రజా భూమి శింగనమల

మండలం పెరవలి గ్రామం జిల్లా వరిషత్ ఉన్నత పాఠశాల అనంతపూర్ ఛాంపియన్ పోటీలు క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యాశాఖ ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో భాస్కర్,ఎమ్మార్వో శేషానంద రెడ్డి తెలుగుదేశం మండల కన్వీనర్ మారుతి నాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ మాజీ మండల కన్వీనర్ గుత్త ఆదినారాయణ, ఎంఈఓ నరసింహారాజు శివప్రసాద్ పాఠశాల స్థలం దాత అయినటువంటి శైలజ పాఠశాల. ప్రధానోపాధ్యాయులు ముక్కర హరినాథ్, పిడి నరసింహారెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ వరదరాజులు సర్పంచ్ రాజు రాము 6 మండలాల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పీడీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు మండల కన్వీనర్ మారుతి నాయుడు మాట్లాడుతూ ఓటమి గెలుపు ఉంటాయి ఓటమి అయిన వారు అధైర్పడకండి ముందుకు ఆలోచించండి. మీ భవిష్యత్తు బంగారు బాట వేసుకోండి అని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలకు వివిధ మండలాల నుంచి వచ్చి ఎంతో ఆనందంగా ఉత్సాహంగా ఆటలు ఆడడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన కబడ్డీ (బాలురు) విజేత నార్పల మండలం రన్నర్ ఆఫ్ పుట్లూరు కబడ్డీ( బాలికలు )విజేత పుట్లూరు మండలం రన్నర్ ఆఫ్ సింగనమల మండలం ఖో –ఖో( బాలురు) విజేత బుక్కరాయ సముద్రం మండలం రన్నర్ ఆఫ్ సింగనమల మండలం ఖో ఖో( బాలికలు) విజేత సింగనమల మండలం రన్నర్ ఆఫ్ పుట్లూరు వాలీబాల్ (బాలురులు) విజేత బుక్కరాయసముద్రం మండలం రన్నర్ ఆఫ్ గార్లదిన్నె వాలీబాల్ (బాలికలు) విజేత నార్పల రన్నర్ ఆఫ్ యల్లనూరు గెలుపొందడం జరిగింది.

# తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం పుట్టిన బిడ్డకు ముర్రుపాలె మొదటి టీకా.....

## -ఐసిడిఎస్ సీడీపీఓ చల్లా లలితమ్మ



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సీడీపీఓ చల్లా లలితమ్మ పాల్గొన్నారు ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ మాట్లాడారు శింగనమల మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవం చివరిగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు.గర్భిణులు ఉన్నప్పుడు సకాలంలో ఆకుకూరలు పాలు గుడ్లు క్యారెట్ ముల్లంగి మునగ ఆకు తాలింపు వంటి సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వినియోగించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. బాలింతలు ప్రసవానంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు శిశువుకుపరిశుభ్రమైన వాతావరణంలో సంరక్షణ అందించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారం, సమయానికి టీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరీక్షలు అత్యంత కీలకమని తెలిపారు. విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి పాలు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు వంటి పౌష్టికాహారం, తీసుకోవాలనీ ప్రతిరోజూ వ్యాయామం చేసి పరిశుభ్రత పాటించాలని సూచించారు.కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, శిశుపోషణ,బాలల ఎదుగుదల, టీకాలప్రాధాన్యత, మహిళలఆరోగ్య పరిరక్షణ, కుటుంబ సభ్యుల బాధ్యత తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సీడీపీఓ చల్లా లలితమ్మ పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, సూపర్వైజర్లు కల్పన, వాణిశ్రీ, నేతాజీ, కౌసల్య, నాగమణి,, హెల్త్ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోగాలు దరిచేరనివ్వని దివ్యౌషధం తల్లిపాలు

## -ఆరోగ్యకరమైన తరానికి మాతృపాలే పునాది-జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారిణి డా. జయం పద్మజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తల్లిపాలు అందమైన, ఆరోగ్యకరమైన రేపటి తరానికి దివ్యౌషధమని, ప్రతి శిశువుకు తల్లిపాలను అందించడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం మానిటరింగ్ అధికారిణి డాక్టర్ జయం పద్మజ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లి రక్తాన్నే పాలుగా మార్చి బిడ్డకు అందించే మాతృత్వ మధురిమ తల్లిపాలలో ఉందన్నారు. తల్లిపాలలో ఉండే లాక్టోజ్, విటమిన్లు, ప్రోటీన్లు, ఇతర పోషకాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. శిశువుకు అవసరమైన పోషకాలు సమతుల్యంగా తల్లిపాలలో లభిస్తాయని చెప్పారు. తల్లి గుండె చప్పుడు వింటూ పాలు తాగే సమయంలో బిడ్డ పొందే తృప్తి, భద్రతా భావానికి వెలకట్టలేమన్నారు. డబ్బా పాలపై ఆధారపడటం వల్ల తల్లి,బిడ్డల మధ్య ఏర్పడే సహజ అనుబంధంలోని కొన్ని అనుభూతులను పిల్లలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో మెరుగైన మేధో వికాసానికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిపాలు శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంచే ముఖ్యమైన సహజ ఆయుధమన్నారు. ఆకలి, దాహం తీర్చుకోవడంతోపాటు తల్లి స్పర్శ, సాన్నిహిత్యం కోసం కూడా శిశువు తల్లిపాలను కోరుకుంటుందని తెలిపారు. తల్లిపాలలో సులభంగా జీర్ణమయ్యే పోషకాలు ఉంటాయని చెప్పారు. తల్లిపాలు అందించడం వల్ల పిల్లల్లో అలెర్జీలు, ఆస్తమా వంటి సమస్యల ముప్పు తగ్గుతుందని, ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వివరించారు. శిశువుకు సరైన పద్ధతిలో పాలు పట్టించడం, తల్లి పాటించాల్సిన జాగ్రత్తలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు గౌసియా, తిమ్మక్కలు గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం అనంతరం వరకు తల్లి, శిశువు తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించాల్సిన జాగ్రత్తలు, శిశువుకు అవసరమైన పోషణ, తల్లిపాలు పట్టించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌తో పాటు వైద్య, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ రిలే దీక్షలతో ఒరిగేదేమీ లేదు

- నిరుద్యోగులకు వరంగా కూటమి ప్రభుత్వం..
- పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ కల్పనకు శ్రీకారం
- విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైసీపీ నాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలతో నిరుద్యోగ యువతకు ఒరిగేదేమీ లేదని టీడీపీ నాయకులు విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ నేతలు తెలిపారు. శుక్రవారం హిందూపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోకుండా డ్రగ్స్, మద్యం మాఫియాలను ప్రోత్సహించారని ఆరోపించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే పరిస్థితులు అప్పటి ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో పట్టణానికి పలు కార్పొరేట్ సంస్థలను తీసుకువచ్చి మెగా జాబ్‌మేళా నిర్వహించారని తెలిపారు. ఈ జాబ్‌మేళా ద్వారా 2 వేలకుపైగా ఉద్యోగ అవకా శాలు కల్పించి నిరుద్యోగ యువతకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఏటా జాబ్‌మేళా నిర్వహించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే బాలకృష్ణ పనిచేస్తున్నారని తెలిపారు. స్థానిక వైసీపీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు రిలే నిరాహార దీక్షల పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు. నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించేందుకు వాస్తవంగా కృషి చేయకుండా కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కావడం సరికాదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను హిందూపురం ప్రజలు సహించబోరని, రానున్న రోజుల్లో వైసీపీ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్ కుమార్, రమేష్‌కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు శివకుమార్, అమర్నాథ్, సతీష్‌కుమార్, షఫీవుల్లా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో శాకంబరి అలంకారంలో భక్తులను అలరించిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి




ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా, పోరుమామిళ్ల మండలం, బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆషాఢమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అత్యంత వైభవంగా శాకంబరి అలంకారం నిర్వహించారు. పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించగా, ఆ దివ్య దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి భక్తిశ్రద్ధలతో పసుపు, కుంకుమ, శారె తీసుకుని ఊరేగింపుగా వచ్చి శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కె. మధుశర్మ మాట్లాడుతూ, ఆషాఢమాసం చివరి శుక్రవారం సందర్భంగా శాకంబరి అలంకారం చేసి, లలితా సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతనామ పూజ, కుంకుమార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచ శాంతి, లోకక్షేమం, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సంకల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి శాకంబరి అలంకారాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# క్రీడా మైదానంలో విద్యుత్ తీగలు..

## -భయాందోళనతో విద్యార్థులు క్రీడాలు ప్రారంభం



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పెరవలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదా నంలో విద్యుత్ తీగలు అడ్డుగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవు తున్నారు. పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ ఇదే మైదానంలో క్రీడా కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, మైదానానికి అడ్డుగా ఉన్న విద్యుత్ తీగల కారణంగా ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడల సమయంలో విద్యార్థులు విద్యుత్ తీగలకు సమీపంగా వెళ్లే పరిస్థితి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. విద్యుత్ తీగలను క్రీడా మైదానంలో నుంచి తొలగించాలని ఇంకో మార్గమధ్య నుంచి విద్యుత్ తీగలను తీసుకెళ్లాలని విద్యార్థులు, తల్లిదండ్రులు పలుమార్లు విద్యుత్ శాఖ వారికి తెలియజేసిన ఏమాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు అంటూ వాపోతున్నారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అలాగే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల అధికారులు వెంటనే స్పందించి మైదానంలోని విద్యుత్ తీగలను పరిశీలించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కబడి బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినిలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థినులు పెరవలి నందు జరిగిన అనంత ఛాంపియన్షిప్ 2026 సింగనమల నియోజకవర్గం కబడి బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు ఎస్. లక్ష్మీ స్రవంతి, కె. కీర్తి, వి. పావని ఎం. వర్షిత, పి. సాయి స్వరూప, వి. సంగీత, కె. కావ్య విజేతలను మండల విద్యాధికారి శ్రీదేవి, విద్యాధికారి టు ప్రేమ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధ నేతర సిబ్బంది, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు జిల్లాస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

# డీఎస్సీపై సిబిఐ విచారణ జరిపించండి. పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటిమహేశ్వర్ రెడ్డి





ప్రజాభూమి, పుట్లూరు.

డీఎస్సీ నియామక ప్రక్రియ పై స్వతంత్ర సిబిఐ విచారణ జరిపించాలని సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేయడం జరిగినది. పుట్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ వివాదానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఆయన కోరారు. నాయకులు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని, నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షకు సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య మద్దతు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో సాకే రిత్విక్ కుమార్, బీసీ నారాయణరెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి, బండ్లపల్లి ప్రతాపరెడ్డి, జయరాం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పోల్ రెడ్డి, కేతిరెడ్డి సురేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తిమ్మాపురం రాఘవరెడ్డి, వైయస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాదచారుల భద్రతకు ప్రత్యేక చర్యలు

## -రహమత్‌పురం సర్కిల్‌లో జీబ్రా క్రాసింగ్, స్టాప్ లైన్ మార్కింగ్

## -మరో రెండు ప్రాంతాల్లో ఆగస్టు 15లోగా పనులు పూర్తి

## -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా పాదచారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పాదచారులు సురక్షితంగా రహదారి దాటేందుకు పెడెస్ట్రియన్ లైన్ మార్కింగ్ (జీబ్రా క్రాసింగ్), స్టాప్ లైన్ మార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం రహమత్‌పురం సర్కిల్ వద్ద ఈ పనులను చేపట్టారు. హిందూపురం పురపాలక సంఘం పరిధిలో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. రహమత్‌పురం, గుడ్డం థియేటర్ వద్ద గల శ్రేయాస్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాలను ఇందుకోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. తొలుత రహమత్‌పురం సర్కిల్ వద్ద పెడెస్ట్రియన్ లైన్, స్టాప్ లైన్ మార్కింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన రెండు ప్రాంతాల్లో కూడా ఆగస్టు 15వ తేదీలోగా మార్కింగ్ పనులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పాదచారులు రహదారి దాటే సమయంలో నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అదే విధంగా వాహనదారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వేగాన్ని తగ్గించి పాదచారులకు మార్గం కల్పించాలని సూచించారు. స్టాప్ లైన్ మార్కింగ్ వద్ద వాహనాలను నిలిపి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ప్రధాన కూడళ్లలో ఈ మార్కింగ్‌ల ఏర్పాటు వల్ల వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరించడంతో పాటు పాదచారులకు మరింత భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుందని కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు శంకర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తులో సాంకేతిక ఆధారాలదే కీలక పాత్ర

## -చోరీ కేసు దర్యాప్తును కేస్ స్టడీ

## -వివరించిన రూరల్ సీఐ చంద్ర ఆంజనేయులు

## -సీసీ కెమెరాలు, శాస్త్రీయ పద్ధతులతో నిందితుల గుర్తింపు -ఆస్తి రికవరీపై అవగాహన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆస్తి నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, సమన్వయం, జట్టు కృషి అత్యంత కీలకమని హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్ర ఆంజనేయులు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐపీడీపీ)లో భాగంగా హిందూపురం సబ్ డివిజన్ క్రైమ్ టీమ్స్‌కు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ బ్యాంక్ ఇండస్ట్రియల్ ఏరియా తూమకుంట చెక్‌పోస్టు పరిధిలో చోటుచేసుకున్న చోరీ కేసును కేస్ స్టడీగా తీసుకుని దర్యాప్తు ప్రక్రియను సిబ్బందికి సవివరంగా వివరించారు. నేరం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించడం, వాటిని శాస్త్రీయంగా విశ్లేషించడం ద్వారా నిందితుల కదలికలను గుర్తించే విధానాన్ని వివరించారు. అలాగే దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను సేకరించడం, శాస్త్రీయ పద్ధతులను సమర్థవంతంగా వినియోగించడం, ఆధారాలను పరస్పరం అనుసంధానించి నిందితులను గుర్తించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నిందితుల గుర్తింపు, అరెస్టుకు అనుసరించిన వ్యూహాలతో పాటు చోరీకి గురైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న విధానాన్ని వివరించారు. దర్యాప్తు క్రమంలో ఎదురైన సవాళ్లను, వాటిని అధిగమించేందుకు చేపట్టిన చర్యలను కూడా క్రైమ్ టీమ్ సిబ్బందితో పంచుకున్నారు. ప్రతి కేసులో ఆధారాల సేకరణ నుంచి నిందితుల అరెస్టు, ఆస్తి రికవరీ వరకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం క్రైమ్ టీమ్ సిబ్బందికి ఆస్తి నేరాల దర్యాప్తుపై ఆచరణాత్మక అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దర్యాప్తులో మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు మార్గదర్శకంగా నిలిచింది.

ప్రజాభూమి
జనరల్
శనివారం, ఆగస్టు 08, 2026
12

# గుడివాడ - శివమొగ్గ ప్రత్యేక రైలుకు గ్రీన్ సిగ్నల్

**ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి ఫలించింది**

**శృంగేరి భక్తులకు శుభవార్త గుడివాడ నుంచి శివమొగ్గకు ప్రత్యేక రైలు ప్రతిపాదనకు డిఆర్ఎమ్ ఆమోదం**

**విజయవాడ డివిజన్ నుండి శివమొగ్గకు నేరుగా రైలు సౌకర్యం: ప్రతిపాదనలను దక్షిణ మధ్య రైల్వే HQకు పంపిన అధికారులు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

గుడివాడ (GDV) నుండి కర్ణాటకలోని శివమొగ్గ టౌన్ (SMET) వరకు ప్రత్యేక రైలు నడిపే దిశగా ముందడుగు పడింది. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి చేసిన విజ్ఞప్తిపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ ప్రత్యేక రైలు నిర్వహణ సాంకేతికంగా, ఆపరేషనల్ పరంగా సాధ్యమే నని సంబంధిత అధికారులు తమ నివేదికలో స్పష్టం చేశారు.కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధి నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శృంగేరి శారదా పీఠం దర్శనానికి వెళ్లే సుమారు 1,000 మంది భక్తులకు ఈ రైలు ఎంతగానో ఉపయోగపడు తుందని రైల్వే వాణిజ్య విభాగం గుర్తించింది. ప్రస్తుతం విజయవాడ డివిజన్ నుండి శివమొగ్గ ప్రాంతానికి నేరుగా రైలు సౌకర్యం లేకపోవడంతో, ఈ సర్వీసు ద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యంతో పాటు రైల్వేకు కూడా గణనీయమైన అదనపు ఆదాయం సమకూరు తుందని వెల్లడించారు.ఈ ప్రతిపాదనకు విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (DRM) ఆమోదం తెలపడమే కాకుండా, తదుపరి అనుమతుల నిమిత్తం దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయానికి (HQ) సిఫారసు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం ఈ రైలును త్వరలోనే పట్టాలెక్కించేందుకు రైల్వే బోర్డు స్థాయిలో అవసరమైన చర్యలు వేగవంతం చేస్తానని తెలిపారు.

ప్రతిపాదనకు సాను కూలంగా స్పందించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య వివరాలు రైలు మార్గం: గుడివాడ (GDV) శివమొగ్గ టౌన్ (SMET)ప్రధాన లబ్ధిదారులు: శృంగేరి శారదా పీఠాన్ని దర్శించే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల భక్తులు (సుమారు 1,000 మంది).ప్రస్తుత స్థితి: విజయవాడ DRM ఆమోదం పూర్తి; తదుపరి అనుమతి కోసం దక్షిణ మధ్య రైల్వే హెడ్‌క్వార్టర్స్/రైల్వే బోర్డు పరిశీలనలో ఉంది.





## పివిటిజి ప్రాంతాల్లో పీఎం-జన్ మన్ విప్లవం 2,487 అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన గిరిజన తెగల (PVTGs) సంక్షేమం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం-జన్ మన్' (PM-JANMAN) పథకం కింద విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. లోక్‌సభలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు.రూ. 12 లక్షల వ్యయంతో ఒక్కో కేంద్రం:మొత్తం ఆమోదం: 2023-24 నుండి 2025-26 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా మొత్తం 2,498 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.కార్యకలాపాల ప్రారంభం: మంజూరైన వాటిలో ఇప్పటికే 2,487 కేంద్రాలు తమ సేవలను ప్రారంభించాయి.పూర్తయిన భవనాలు: 714 అంగన్‌వాడీ కేంద్రాల సొంత భవనాల నిర్మాణం వేగంగా పూర్తయింది.కేంద్ర నిధులు: ప్రతి అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 12 లక్షల భారీ నిధులను మంజూరు చేస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో వేగవంతమైన పురోగతి:ఈ మిషన్ కింద 18 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని PVTG ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి మొత్తం 192 అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరు కాగా, వీటిలో ఏకంగా 189 కేంద్రాలు ఇప్పటికే సేవలు అందించడం విశేషం.గిరిజన ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్యా సంరక్షణను అందించడంలో పీఎం-జన్ మన్ పథకం మైలురాయిగా నిలుస్తుందని, అత్యంత వెనుకబడిన వర్గాల సమగ్ర వికాసానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వల్లభనేని బాలశౌరి తెలిపారు.

## సామాజిక విప్లవకారుడు లక్ష్మణస్వామి వర్మ సేవలు చిరస్మరణీయం



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

జననం & వైద్య సేవలు 1869 ఆగష్టు 7న కోరంగి (కురంగేశ్వరపురం) లో జన్మించిన లక్ష్మణస్వామి వర్మ గారు, విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగి ఉన్నారు. 1890లో కోరంగిలో ఆయుర్వేద ఓషధాలయం స్థాపించి, 120 రకాల మందులను తయారు చేసి ఇండోనేషియా, జావా, ఆఫ్రికా వంటి దేశాలకు సరఫరా చేశారు. పేద రోగులకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గౌరవ బంగారు ప్రశంసా పత్రాలు పొందారు.చారిత్రాత్మక GO No. 271/1929 సాధన: అగ్నికుల క్షత్రియులపై ఉన్న అజ్ఞానాన్ని, వివక్షను తొలగించేందుకు 23 ఏళ్ల పాటు పోరాడారు. పల్లవ రాజపుత్రుల చరిత్ర ఆధారాలను బ్రిటిష్ ప్రభుత్వానికి సమర్పించి, ఉమ్మడి మద్రాసు శాసనసభ ద్వారా జి.ఓ నంబర్ 271/1929 ఆర్డర్ సాధించారు. దీని ద్వారా తెలుగు ప్రాంతంలో "అగ్నికుల క్షత్రియులు"గా, తమిళ ప్రాంతంలో "వన్నికుల క్షత్రియులు"గా అధికారిక గుర్తింపు తెచ్చారు.పత్రికలు & సామాజిక సంక్షేమం: 'అగ్నికుల దీపిక' ముద్రణాలయం ద్వారా పత్రికలను ఉచితంగా పంపిణీ చేశారు. 1925లో 'అగ్నికుల ప్రవేశిక' మాసపత్రిక ద్వారా చైతన్యం తెచ్చారు. నిరుద్యోగ యువతకు పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడమే కాకుండా లేబర్ ఆఫీసర్లతో మాట్లాడి పేదలకు లంక భూములు, సరుగుడు తోటలు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయించారు.గ్రంథ రచన సమర్పణ: శ్రీ రేకాడి సముద్రరావు మాష్టారు రచించిన గ్రంథం ద్వారా అగ్నికుల క్షత్రియుల పుట్టుపూర్వోత్తరాలు, దక్షిణ భారతదేశాన్ని పాలించిన పల్లవ రాజపుత్రుల వంశ చరిత్ర నేటి తరానికి అందిందని సభలో కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ జయంతి కార్యక్రమంలో డి.ఆర్.ఓ (DRO) ఆర్. శ్రీధర్ రెడ్డి, బి.సి. సంక్షేమ సాధికార అధికారి జి. రమేష్ బాబు, లంకే నారాయణ ప్రసాద్ మరియు ఇతర అధికారులు, వర్మ గారి అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

## గౌరిపర్తి వేణుగోపాలకృష్ణకు నివాళులు అర్పించిన విక్కుర్తి రాంబాబు

ప్రజా భూమి ప్రతినిధి /అవనిగడ్డ

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకటాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గౌరిపర్తి వేణుగోపాలకృష్ణకు తెలుగుదేశం పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు నివాళులు అర్పించారు. మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గౌరిపర్తి వేణుగోపాలకృష్ణ విజయవాడలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతి చెందారు. గౌరిపర్తి వేణు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ, కూటమి విజయానికి కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సూచనలతో శుక్రవారం ఉదయం గౌరిపర్తి వేణు భౌతిక కాయానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి విక్కుర్తి రాంబాబు పూలమాలలతో నివాళులు అర్పించడంతో పాటు మృతదేహంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పారు. వేణు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మం డ ల తెలు గు దేశం పార్టీ అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు,నలుకుర్తి కృష్ణ,ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్,తెలుగు యువత నాయకులు కొల్లి మురళి,గ్రామ పార్టీ కార్యదర్శి రావి శివరామ ప్రసాద్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగరాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలు : కలెక్టర్ డీకే బాలాజి



**పామర్రులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం'లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు. శుక్రవార ం ఉదయం పామర్రు నియోజక వర్గంలో పామర్రు ఎస్కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆరేపల్లి కల్యాణ మండపంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డీఎస్పీ పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రజల సమస్యలను ఓర్పుగా విని అర్జీలు స్వీక రించారు. అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీలలో కొన్ని:* మొవ్వ మండలం, మొవ్వ గ్రామానికి చెందిన వ్యాపారస్తులు ఎస్. ఉదయ్ భాను, ఎస్.కె. అమీర్, ఎం. లోకేష్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, గ్రామపంచాయతీ కొత్త షాపుల నెలవారీ అద్దెను పునఃపరిశీలించి తగ్గించాలని కోరారు. ప్రస్తుతం వ్యాపార పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో అద్దె, విద్యుత్ బిల్లులు, కార్మికుల వేతనాలు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించడం కష్టంగా మారిందని తెలిపారు. అదే పంచాయతీ పరిధిలోని పాత షాపులతో పోలిస్తే కొత్త షాపుల అద్దె ప్రతి ఏడాది పెరుగుతుండటంతో చిన్న వ్యాపారులపై అధిక ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు కొనసాగేందుకు అనుకూలంగా కొత్త షాపుల అద్దెను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను అర్జీ ద్వారా విన్నవించారు. తోట్లవ ల్లూరు మండలం కనిగిరిలంక గ్రామస్తులు కే. శారద, జి. అనుష, కే శివ పార్వతి, జి పద్మ, ఆర్. రమేష్ బాబు, కె. సాంబశివరావు తదితరులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, తమ వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అడంగల్, పట్టాదారు పాసుపుస్తకాలు మం జూరు చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరా లుగా పాసుపుస్తకాలు లేకపోవడంతో అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని తెలిపారు. రీ-సర్వే అనంతరం ప్రారంభమైన భూముల నమోదు ప్రక్రియ ఫిర్యాదుల కారణంగా నిలిచిపోయిందని పేర్కొంటూ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తును పరిశీలించి, భూముల నమోదు ప్రక్రియ పూర్తి చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.* పామర్రు గ్రామంలోని గఫార్ సెంటర్‌కు చెందిన మటన్ మార్కెట్ వర్తకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, శిథిలావస్థకు చేరిన మటన్ మార్కెట్ షాపులను కూల్చివేసి కొత్త షాపులు నిర్మించాలని కోరారు. సుమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన షాపులు ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఉండటంతో వ్యాపారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్కెట్ ద్వారా గ్రామపంచాయతీకి కూడా ఆదాయం సమకూరుతోందని పేర్కొంటూ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాత షాపుల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కొత్త మటన్ మార్కెట్ షాపులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల సాగుతో మహిళలు, యువత విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**జిల్లా యంత్రాంగం నుంచి అన్ని విధాలా మద్దతు అందిస్తాం జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా


వ్యవసాయానికి అనుబంధంగా అధిక ఆదాయాన్ని అందించే పుట్టగొడుగుల సాగును స్వయం ఉపాధి అవకాశంగా మలుచుకొని మహిళలు, యువత విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.కృష్ణా జిల్లా ఉద్యాన శాఖ, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సంయుక్త ఆధ్వర్యంలో, రేసిలియంట్ అగ్రి టెక్ ఫార్మ్స్ సహకారంతో మహిళలు, యువతకు నిర్వహించిన మూడు రోజుల పుట్టగొడుగుల పెంపకంపై రైతు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కొత్త తరహా ఉపాధి అవకాశాలను సృష్టించాలనే లక్ష్యంతో "స్పిరిటెడ్ ఆంత్రప్రెన్యూర్స్ ప్రోగ్రామ్" ప్రారంభించామని తెలిపారు. వ్యాపార ఆలోచన లు ఉన్న యువతను గుర్తించి వారికి ఆర్థిక, సాంకేతిక, మార్కెటింగ్ పరమైన సహకారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. తొలుత 150 మందితో ప్రారంభించాలని భావించి నప్పటికీ జిల్లాలో 700 మందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించగలిగామని చెప్పారు. వారికి మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు బయ్యర్-సెల్లర్ మీట్లు నిర్వహించామని, వాటి ద్వారా రేసిలియంట్ అగ్రి టెక్ ఫార్మ్స్ వంటి సంస్థలతో అనుసంధానం ఏర్పడిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసే మిల్క్ మష్రూమ్‌లను కొనుగోలు చేసేందుకు సంస్థ ముందుకు రావడం ఈ కార్యక్రమానికి మరింత బలాన్ని చేకూర్చిందన్నారు. యూనిట్ స్థాపనకు అవసరమైన వ్యయానికి జిల్లా యంత్రాం గం పూర్తి సహ కారం అందిస్తుందని తెలిపారు. చిన్న స్థాయిలో పుట్టగొడుగుల సాగు ప్రారంభించిన మహిళా పారిశ్రామికవేత్త ప్రసన్న ప్రభుత్వ ప్రోత్సాహం, రుణ సహాయంతో తన యూనిట్‌ను విస్తరించి విజయవంతంగా అభి వృద్ధి చేసుకున్నారని పేర్కొంటూ, అలాంటి విజయ గాథలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. వ్యాపారంలో విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, కొత్తగా ఆలోచించడం, ఎదురయ్యే ఇబ్బందులకు వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగడం ఎంతో ముఖ్య మని కలెక్టర్ సూచిం చారు. ప్రారంభ దశలో మార్కెట్‌ను సాధించడం కొంత కష్టమైనప్పటికీ, నాణ్యతను కాపాడుతూ నిరంతర ప్రయత్నం చేస్తే అవకాశాలు వాటంతట అవే వస్తాయని చెప్పారు. వరి వంటి సంప్రదాయ పంటలతో ఆశించిన ఆదాయం లభించని ప్రస్తుత పరిస్థితు ల్లో పుట్టగొడుగుల సాగు అదనపు ఆదాయానికి మంచి అవకాశమని పేర్కొన్నారు.శిక్షణ పొందిన 60 మంది మహిళలు, యువత భవిష్యత్తులో విజయవంతమైనపారిశ్రామికవేత్తలుగా ఎదగాల ని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని విధాల మద్దతు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో తొలి రోజు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించిన శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. రెండో రోజు పామర్రులోని రేసిలియంట్ అగ్రి టెక్ ఫార్మ్స్ యూనిట్‌లో



ప్రత్యక్ష శిక్షణ నిర్వహించి పుట్టగొడుగుల ఉత్పత్తి, నిర్వహణ పద్ధతులను వివరించారు. మూడో రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో శిక్షణ అనంతరం చేపట్టాల్సిన కార్యాచరణ, స్వయం ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ వ్యూహాలపై మార్గనిర్దేశం చేసి, శిక్షణ పూర్తిచేసిన మహిళలు, యువతకు నైపుణ్య ధ్రువపత్రాలను అందజేశా రు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ డైరెక్టర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. సుధారాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జె. జ్యోతి, డీఆర్‌డీఏ పీడీ వై. హరిహరనాథ్, సస్యరక్షణ విభాగం ఎస్ఎంఎస్ డా. కె. రేవతి, రేసిలియంట్ అగ్రి టెక్ ఫార్మ్స్ వ్యవస్థాపకులు ఆర్.వి.ఎల్. మనోహర్, డి. సుధ, ఉద్యానవన శాఖ అధికారులు, ఏపీఎంలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా రావెళ్ల ఫౌండేషన్


ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ



చల్లపల్లి పడమర వీధి కి చెందిన షేక్ ఖాసిం అనే వ్యక్తి అనారోగ్యం తో కొన్ని రోజుల నుంచి బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు కావాల్సిన నిత్య వసర సరుకులు అందించిన రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ల ఉదయ్ కుమార్ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ హాఫీజ్ రెహమాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ నబీ ఘోరి,స్టేట్ ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ దిల్షాద్ నజరానా, పంచాయతీ వార్డు మాజీ సభ్యులు షేక్ సిలార్ నాయకులు ముమ్మనేని సన్నీ, మైనారిటీ నాయకులు పఠాన్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో జరగనున్న ఎంఈఎఫ్ జాతీయ సమైక్య మహాసభను విజయవంతం చేయాలి

**ఎంఈఎఫ్ నాయకుల పిలుపు**




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ఆగస్టు 9న ఒంగోలులో నిర్వహించనున్న మాదిగ ఉద్యో గుల సమాఖ్య (MEF) జాతీయ సమైక్య మహాసభను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ నాయ కులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మచిలీపట్నం మలకపట్నం వద్ద జాతీయ సమైక్య మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా ఇంచార్జి దేవరపల్లి దేవరపల్లి విక్టర్ బాబు మాట్లాడుతూ, మాదిగ జాతి హక్కులు, సామాజిక న్యాయం కోసం సాగుతున్న ఉద్యమంలో ఈ జాతీయ సమైక్య మహాసభ కీలక ఘట్టమని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు, ప్రతినిధులు, సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఎంఈఎఫ్ కృష్ణా జిల్లా నాయకులు జుజ్జువరపు అనిల్ కుమార్ మాట్లాడుతూ, మాదిగ సమాజ ఐక్యత, హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలో ప్రతి ఉద్యోగి, నాయకుడు, సభ్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక/ జాతీయ అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎంఈఎఫ్ జాతీయ నూతన కమిటీతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నూతన కమిటీల ఎంపిక జరగనున్న నేపథ్యంలో ఈ మహాసభకు విశేష ప్రాధాన్యం ఉందన్నారు.

## మచిలీపట్నం వైజేఆర్‌డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో విజయవంతంగా 'ఐసీటీ అకాడమీ' ఐదు రోజుల ఎఫ్‌డీపీ

**పవర్ బీఐ, డేటా అనలిటిక్స్‌లో అధ్యాపకులకు ప్రాయోగిక శిక్షణ**




మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక యలమంచిలి జనార్ధనరావు దైతా మధుసూదన శాస్త్రి ఇంజినీరింగ్ కళాశాలలో (YJRDMSCE) ఐసీటీ అకాడమీ (తమిళనాడు) సహకారంతో నిర్వహించిన ఐదు రోజుల అధ్యాపకుల అభివృద్ధి శిక్షణా కార్యక్రమం (FDP) శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు "మైక్రోసాఫ్ట్ పవర్ బీఐ డేటా అనలిస్ట్ అసోసియేట్" అనే అంశంపై ఈ శిక్షణను నిర్వహించారు. కీలక అంశాలపై అవగాహన:కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులకు మైక్రోసాఫ్ట్ పవర్ బీఐతో పాటు డేటా అనలిటిక్స్, డేటా విజువలైజేషన్, డ్యాష్‌బోర్డ్ రూపకల్పన, బిజినెస్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక అంశాలపై రిసోర్స్ పర్సన్ పువ్వాడ రాకేష్ ప్రాయోగిక అవగాహన కల్పించారు. ముఖ్య అతిథుల ప్రసంగం:ప్రారంభోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ & ఐసీటీ అకాడమీ కోఆర్డినేటర్ డా. బి. నాగజ్యోతి, ఐసీటీ అకాడమీ ఏపీ ప్రాంతీయ అధిపతి శ్రీ సత్య శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిం చారు. నేటి తరం సాంకేతిక మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఘనంగా సత్కారం – సర్టిఫికేట్ల పంపిణీ: కార్యక్రమ ముగింపు సందర్భంగా శిక్షకులు శ్రీ పువ్వాడ రాకేష్‌ను కళాశాల యాజమాన్యం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించింది. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులకు ధృవపత్రాలు (సర్టిఫికేట్లు) అందజేశారు.ఈ ఈవెంట్ ఆర్గనైజర్ & SPOC డా. సయ్యద్ సాదత్ అలీ, కో-SPOC ప్రొ. ఎస్. విశ్వనాథంల సమన్వయంలో కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది. విజయవంతానికి సహకరించిన ఐసీటీ అకాడమీ, నిర్వహణ కమిటీ మరియు అధ్యాపకులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శనివారం 8 ఆగస్టు 2026

## ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలో పరిపాలనా మార్పులు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) విభాగంలో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి. మండల ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ అయ్యప్పను విధుల నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో కనసానపల్లి గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివ నాగమణి ని ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా నియమిస్తూ జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ డీఈ చిట్టిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల మేరకు నూతనంగా నియమితులైన అధికారి వెంటనే బాధ్యతలు స్వీకరించి మండలంలోని తాగునీటి సరఫరా, నిర్వహణ పనులను పర్యవేక్షించనున్నారు. ఈ పరిపాలనా మార్పులతో ఆర్‌డబ్ల్యూఎస్ పనులు మరింత సమర్థవంతంగా కొనసాగనున్నాయని ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు.

## ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మొత్తం 325 నోటీసులు రూపొందినట్లు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. సంబంధిత బీఎల్‌వోలు వెంటనే నోటీసులను స్వీకరించి ఆయా ఓటర్లకు అందజేయాలని, అనంతరం ఇంటింటి ధృవీకరణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.

### కరెంట్ షాక్‌తో మృతి చెందిన

## విద్యార్థిని కుటుంబానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆర్థిక సాయం



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు.

వేలేరుపాడు మండలం శివకాశిపురం హాస్టల్ లో ఈరోజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో సందర్శించారు. విద్యార్థిని మృతదేహాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. విద్యార్థిని కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థిని మృతి అత్యంత విషాదకరమైన ఘటన అని, ఈ ఘటనతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థుల భద్రత విషయంలో సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు సంజయ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ డైరెక్టర్ సదుపాయాల డేటా సేకరణపై కార్యదర్శులకు శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ డైరెక్టర్ సదుపాయాల డేటా సేకరణకు సంబంధించి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గణాంక అధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ భవనాలు, తాగునీటి వసతులు, పారిశుధ్య ఏర్పాట్లు, వీధి దీపాలు, రహదారులు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం డేటా నమోదు విధానం, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, నివేదికల సమర్పణ తదితర అంశాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో సైకిల్ షెడ్ నిర్మాణం

### పూర్వ విద్యార్థులచే సైకిల్ షెడ్ నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది అని నూజివీడు ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయిని శ్రీమతి డి వి ఎల్ పుష్పలత అన్నారు. పూర్వ విద్యార్థుల చే పాఠశాలలో నిర్మించబడిన సైకిల్ షెడ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతనంగా నిర్మించిన సైకిల్ షెడ్ ను 1976–77 పదవ తరగతి పూర్వ విద్యార్థులు లింగం శివ నాగ భూషణం మరియు సూరనేని సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి యార్లగడ్డ రాజగోపాల్ మాట్లాడుతూ 1976–77 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సహకారం తో 2 లక్షల రూపాయల ఖర్చుతో సైకిల్ షెడ్ నిర్మించడం జరిగిందని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని" తెలిపారు. పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని మరియు సిబ్బంది దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు, ఫిరోజ్ బాషా, దేవీ కుమార్, అక్కినేని వాసుదేవ రావు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు ఆషాడం చీర, సారె సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పోదూరు మండలం గ్రామంలో వేంచేసి ఉన్న మహాలక్ష్మమ్మ, చల్లాలమ్మ, గంటలమ్మ, ధనకొండలమ్మ, పోలేరమ్మ, గోగులమ్మ అమ్మవార్లకు గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆషాడం చీర,సారె సమర్పించారు. స్వీట్లు, చలివిడి, అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. గ్రామం అంతా అమ్మవారు నామస్మరణతో మారుమోగింది. గ్రామ మహిళలు తో పాటు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాలలకు రూ.590 కోట్ల నిధులు

### –ఎంపీ పుట్టా ప్రశ్నకు కేంద్రం సమాధానం



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

గత ఐదేళ్లలో (2021–26) ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వైద్య కళాశాలల స్థాపనకు రూ.342.36 కోట్లు, పీజీ వైద్య సీట్ల పెంపునకు రూ.247.66 కోట్లు కలిపి మొత్తం రూ.590.02 కోట్ల నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లోక్‌సభలో వెల్లడించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ వివరాలు తెలిపారు. దేశంలో 2014 నుంచి ఇప్పటివరకు వైద్య కళాశాలలు 387 నుంచి 846కు, ఎంబీబీఎస్ సీట్లు 51,348 నుంచి 1,39,489కు, పీజీ సీట్లు 31,185 నుంచి 86,360కు పెరిగినట్లు పేర్కొన్నారు. అలాగే వైద్య విద్యలో ఏఐ, కంప్యూటర్ సాంకేతికత వినియోగం, డిజిటల్ లాగ్‌బుక్స్, ఈ–లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ ఆధునిక వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

## నర్సాపురం మండలంలో మూర్తిని వద్ద నుండి మద్యం బాటిల్స్ స్వాధీనం తీసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.



ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఏలూరు శ్రీమతి బి. శ్రీలత గారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), ఏలూరు కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా శ్రీ ఏ. ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది ఎక్సైజ్ నేరముల కొరకు దాడులు నిర్వహించగా టి. నరసాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన అనగాని నాగరాజు అను వ్యక్తి వద్ద నుండి (06) మద్యం సీసాలను స్వాధీనం పరుచుకుని అతనిపై కేసు నమోదు చేయడమైనది అలాగే ఈరోజు ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కెవి నాగ ప్రభు కుమార్ చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమాలలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి.ఐ. పి. అశోక్ తెలిపారు.

## చాట్రాయి మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి

చాట్రాయి మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల నుండి రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారంనిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ మాట్లాడుతూ ప్రతి రైతు రైతు సేవ కేంద్రం వర్గగ్రామ వ్యవసాయ సహాయకులు,పశు సంవర్ధక శాఖ అధికారులు,ఉద్యాన అధికారులు, వాటర్ యూజర్ అసోసియేషన్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో రైతులకు ఎల్నినో ప్రభావాన్ని తెలియ చేయడం జరిగింది. రైతులు ప్రధానంగా ఆరుతడి పంటలపై మొగ్గు చూపే దశలో యాజమాన్య పద్ధతులను నీటి వనరులను జాగ్రత్తగా వాడుకునే విధానాన్ని డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగాలు ప్రకృతి వ్యవసాయ ఉపయోగాలు తెలియజేసినామని అన్నారు. ఎల్నినో ప్రభావం వలన ఖాళీగా ఉన్న భూములను365 రోజులు కప్పి ఉంచే పద్ధతిలో నవధాన్యాలు సాగు ఆయిల్ పామ్ , మామిడి లో నవధాన్యాలు, పప్పు ధాన్యాల పంటలు వేయడం చాలా మంచిదని సూచించడం జరిగినదని ఆరుగొలను పేట గ్రామ రైతులతో చర్చించడం జరిగినదని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే శిశువుకు ఆరోగ్య భరోసా



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక వైద్యశాలల్లో డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్ డాక్టర్ సంధ్యా ప్రియ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, సరైన పాలిచ్చే విధానం, తల్లి ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తల్లులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సమాయత్తం కావాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్



కార్యవర్గ సభ్యుడు కట్టేని కృష్ణ ప్రసాద్,బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్,బి. ఎల్. ఏ 1,జిల్లా బిజెపి కోశాధికారి మాటూరి రవికాంత్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి,పట్టణ ఇంచార్జ్ దొడ్డా నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి,కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్ జిల్లా నాయకులు మాగంటి వాసు మస్తారు, మానూరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోనెపాటి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం నూజివీడులో పార్టీ సీనియర్ నాయకుడు, నూజివీడు అర్బన్ కార్యనిర్వాహక కన్వీనర్ మల్లెపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో స్థానిక ఎన్నికల కార్యాచరణకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా జరిగే మున్సిపల్ ఎన్నికలలో పార్టీ పోటీచేసే స్థానాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమగ్రంగా చర్చించటంజరుగుతుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ అభివృద్ధికి కష్టించి పనిచేసే కార్యకర్తలు,సీనియారిటీ, గతంలో పోటీచేసిన అనుభవం, మాజీ ప్రజా ప్రతినిధులు, సామాజిక నేపథ్యం స్థానిక అంశాలను పరిగణలోకితీసుకుంటామనితెలిపారు. బలాబలాలను బేరిజు వేసుకుని గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకుని కూటమి సమన్వయంతో నూటికి నూరుశాతం పోటీ చేసే స్థానాలలో విజయం సాధించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. నూజివీడు మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయటానికి ఉత్సాహవంతులైన కార్యకర్తలనుంచి సమాచారాన్ని విక్రమ్ కిషోర్ సేకరించారు. సమావేశంలో నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ పర్సన్ కుంపటి అరుణ,రాష్ట్ర మల్లికార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు. నూజివీడు రూరల్ మండల సమావేశం నూజివీడు మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు నక్కా నాగ శివ అధ్యక్షతన శుక్రవారం నూజివీడు మండలం దేవరగుంట గ్రామంలో జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు నక్కా శ్రీనివాసరావు ఇంటి వద్ద జరిగిన ఈ సమావేశంలో నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ పర్సన్ కుంపటి అరుణ, సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ మల్లెపూడి రాజశేఖర్ , మండల ప్రధాన కార్యదర్శి మదీద శ్రీకాంత్ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ మండల పదాధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, హర్ ఘర్ తిరంగా, జనతా వారధి తదితర కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.

## నూజివీడు క్రీడాకారులు అద్భుత ప్రతిభకు పలువురి అభినందన



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడుకు చెందిన క్రీడాకారులు అమరావతి ఛాంపియన్‌షిప్ ఏలూరు జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో అత్యద్భుతమైన ప్రతిభ కనపరిచి అందరి అభినందనలు పొందినట్లు సీనియర్ కోచ్, పీడీ వాకా నాగరాజు తెలిపారు. నూజివీడులో ఆయన శుక్రవారం సాయంత్రం మాట్లాడుతూ అండర్ 23 విభాగంలో బాలురు, అండర్ 17 విభాగంలో బాలురు మరియు బాలికల జట్లు ఏలూరు జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. నూజివీడు నుండి పాల్గొన్న అండర్ 23 విభాగంలోని ఎనిమిది మంది బాలురు, బాలికలు ముగ్గురు, అండర్ 17 విభాగంలో 8 మంది బాలురు, ఎనిమిది మంది బాలికలు, మొత్తం నూజివీడు నుండి 27 మంది బాలబాలికల క్రీడాకారులు బాస్కెట్ బాల్ పోటీలలో జిల్లాస్థాయి లో ఎంపిక కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. విజేతలను పలువురు అభినందించారు.

## చింతూరు ఏఎస్పీ కి వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

చింతూరు ఏఎస్పీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఏఎస్పీని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. వరదల సమయంలో పోలీస్ డిపార్ట్మెంట్ సమయస్ఫూర్తితో పనిచేస్తుందని అందుకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. వి ఆర్ పురం మండలం రేకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ త్వరితగతిన ప్రారంభోత్సవం చేయాలని, పోలీసు వ్యవస్థ మండల ప్రజలకు అందుబాటులో రావాలని ఏ ఎస్పీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, చంద్రశేఖర్, కొట్ల బాలయ్య, బింగి విష్ణుమూర్తి, ఆదినారాయణ, వెంకన్న, కృపారావు, మురళి, కె వి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

# జనరల్ 14

శనివారం 8 ఆగస్టు 2026

## పేకాటపై పోలీసుల ఉక్కుపాదం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఈదర గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఆగిరిపల్లి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలోని పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో రూ.68,370 నగదును స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, జూదాలు, కోడిపందాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఐటీడీఏ పీవో కు నిర్వాసితుల సమస్యలపై వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యల పై చింతూరు ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వల్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఐటీడీఏ పీవో ను నాయకులు కలిసి విఆర్ పురం మండలంలో ఆర్ అండ్ ఆర్, పెండింగ్ లో ఉన్న ఇంటి విలువలకు సంబంధించిన సమస్యలను ఆయనకు వివరించి చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఐటీడీఏ పీవో నిర్వాసితులకు త్వరతగతిన పెండింగ్లో ఉన్న బిల్లులను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో, నిర్వాసిత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలి




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారతీయ జనతా పార్టీ తాళ్లపూడి మండల సమావేశం జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున కనీసం 30 శాతం స్థానాల్లో పోటీ చేసేలా మండల కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ ఆదేశాలను పాటిస్తూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం పలువురు యువకులు బీజేపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు ఆహ్వానించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, జనరల్ సెక్రటరీ గోకవరపు జితేంద్ర రవి, మండల ఇన్‌చార్జి వాసు, సీనియర్ నాయకురాలు ఇమ్మని అనసూయ, మండల ఉపాధ్యక్షుడు వేలుగుబంటి బాలకృష్ణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కిలాని రమణతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో రైతన్న మీకోసంలో రైతులకు అవగాహన సదస్సు

- యూరియా,డిఏపిలకు బదులుగా నానో ఎరువులు వినియోగించండి
- సేంద్రియ ఎరువుల వాడకం అలవర్చుకోవాలి
- ప్రతి రైతు పిఎంఎఫ్ బివై బీమా చేసుకోవాలి.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా మొదటి విడత గొల్లపాలెం, ఆర్యావటం గ్రామాల్లో వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం ఖరీఫ్ 2026 సీజన్‌లో ఎల్నినో ప్రభావం వల్ల పంటలకు వాటిల్లే నష్టాలను నివారించడానికి, రైతులు పాటించాల్సిన ముందస్తు పద్ధతులపై ఆయా గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ పాల్గొని వరి సాగులో రైతులు తప్పనిసరిగా ఆచరించి పాటించవలసిన వివిధ సాంకేతిక పద్ధతులను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా నానో ఎరువుల వినియోగంలో వరి పంటలో 2 మరియు 3వ దశల్లో సాధారణ యూరియా, డిఏపి లకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వాడాలని దీనివల్ల ఎరువుల సామర్థ్యం పెరగడంతో పాటు, మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు. దీంతో నీటి ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరుగుతుందని అలాగే పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా జీవామృతం, ఘనజీవామృతం, కంపోస్ట్ మరియు పశువుల ఎరువులను వినియోగించడం ద్వారా నేలలో తేమను మరియు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. అలాగే రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తో ఎల్నినో ప్రభావం నుంచి రక్షణ పొందడానికి ప్రతి రైతు తాము సాగు చేసిన ప్రతి ఎకరా పొలానికి రూ. 760 ప్రీమియం చెల్లించి పంట బీమా చేయించుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా పంటకు నష్టం జరిగితే ఎకరానికి రూ. 38,000 వరకు బీమా రక్షణ కల్పించబడు తుందని పేర్కొన్నారు. క్రాప్ హెల్త్ మానిటరింగ్‌తో వ్యవసాయ శాఖ ఫీల్డ్ సిబ్బంది యాప్ ద్వారా ప్రతి ల్యాండ్ పార్శిల్ ను సందర్శిస్తారని, పంట చేతికి వచ్చే వరకు దాని ఆరోగ్య స్థితిని నిరంతరం పరిశీలిస్తూ, రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలను అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ ,శివప్రసాద్, కిషోర్, అంగర కృష్ణ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

### విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పునాది - ప్రిన్సిపాల్ ఎస్.వి.సూర్యనారాయణ రెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ప్రిన్సిపాల్ ఎస్.వి. సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, బ్రహ్మకుమారీస్ స్వరూప దేవి, భవాని అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొవ్వూరు వెంకట్ రెడ్డి, పల్లా శ్రీను, పడాల సత్యనారాయణ రెడ్డి, రావులపాలెం బాలుర హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నందం సత్యనారాయణ, గ్రామ పెద్దలు వెలగల శ్రీనివాస్ రెడ్డి, మల్లిడి వెంకటరెడ్డి, కర్రీ సుబ్బారెడ్డి, దుల్ల వెంకటేశ్వర్లు, పేరెంట్ కమిటీ అధ్యక్షుడు ఎం. రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షురాలు మండపాక దుర్గ, సభ్యులు పితాని అమరావతి, గుత్తుల విజయలక్ష్మి, మాదిరెడ్డి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్ష ఉపన్యాసంలో ప్రిన్సిపాల్ ఎస్.వి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కళాశాలలో పండుగ వాతావరణం నెలకొందని, నేటి విద్యార్థులే రేపటి డాక్టర్లు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, ఐఏఎస్ అధికారులు, దేశాన్ని ముందుకు నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. "మీ పిల్లలను మీరు మాకు అప్పగించారు. ఇది కేవలం అడ్మిషన్ మాత్రమే కాదు, మా మీద ఉంచిన నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం మా బాధ్యత" అని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా స్టేజ్ ఫియర్ తొలగి భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో జీవిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రావులపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ రమణ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య జీవితానికి బలమైన పునాది అని, ఈ రెండు సంవత్సరాలను సద్వినియోగం చేసుకున్నవారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఉదాహరణలతో వివరించారు. మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఆత్మీయంగా పరిచయం చేసుకుని, ప్రతి ఒక్కరికీ స్వాగత కానుకలు అందజేశారు. అనంతరం విద్యార్థులు పాటలు, నృత్యాలు, స్కిట్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దీర్ఘకాల కేసులు పరిష్కారానికి మధ్యవర్తిత్వం మేలు

### సెషన్స్ కోర్టు జడ్జి లక్ష్మీకుమారి.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చేసుకుంటే కక్షిదారులకు సమయం, సొమ్ము కలిసి వస్తుందని,సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రామచంద్రపురం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి బి. హెచ్. వి. లక్ష్మీ కుమారి అన్నారు. ఈనెల 1 నుండి 7వ తారీకు వరకు జరిగిన వారోత్సవాల్లో భాగంగా జాతీయ మధ్యవర్తిత్వం ప్రచారం 3.0 ముగింపు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన న్యాయవాదులు మోటారు సైకిల్ ర్యాలీ ఆమె ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా కోర్టు ప్రాంగణం నుండి రాజగోపాల్ సెంటర్ రామకృష్ణ సెంటర్ మార్కెట్ సెంటర్ మీదుగా పట్టణ శివారు ఎల్ఐసి కార్యాలయం వరకు సాగింది. ప్లే కార్డు పట్టుకుని రాజీ మార్గమే రాజమార్గం అంటూ నినాదాలు చేశారు. కక్షిదారులు సౌలభ్యం కొరకు జిల్లా కోర్టులో మధ్యవర్తిత్వం కోరే కక్షిదారులకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని శిక్షణ పొందిన న్యాయవాదులు కోర్టు పనివేళల్లో వారు అందుబాటులో ఉంటారని జడ్జి లక్ష్మీకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారతీద, మండల లీగల్ సభ్యుబొడ్డపాటి సురేష్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదనరావు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, మల్లిడి హరినాధ రెడ్డి,వాద్రేవు సాయి ప్రసాద్, ఎస్ బి ఎస్ కుమార్ స్వామి, బండి శ్రీనివాసరావు, వనిత, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి, పిల్లా పృధ్వి రామయ్య, గోవర్ధన మల్లేశ్వరరావు కోర్టు సిబ్బంది, పలువురు న్యాయవాదులు పి ఎల్ వీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి 2వ రోజు రిలే నిరాహార దీక్షకు పలువురు సంఘీభావం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రామచంద్రపురం టౌన్ లో తలపెట్టిన రిలే నిరాహారదీక్షలో రెండ వరోజు రామచంద్రపురం మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డిఎస్సీ-2025 నియామక ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా సమస్యలను విస్మరిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండించారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ ఉద్యమాలు నిరంతరం కొనసాగుతాయని సూర్య ప్రకాష్ ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈరిలే నిరాహార దీక్షలో రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో పలువురు వైసీపీ శ్రేణులు తరలివచ్చి సంఘీభావం తెలిపారు.

# చేనేత పరిరక్షణ కళాకారుల గౌరవానికి, బిజేపి కట్టుబడి ఉంది...!

- త్వరలో "చేనేత యాత్ర" ప్రారంభం...
- ముడి సరుకుకి సబ్సిడీలు, ప్రత్యేక మార్కెటింగ్ అవకాశాలు.
- నేతన్నలకు రూ.25000, సేవా పథకం అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.
- ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పసుపులేటి.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

చేనేత పరిరక్షణకు, చేనేత కళాకారుల గౌరవానికి బిజెపి ఓబీసీ మోర్చ కట్టుబడి ఉందని , త్వరలో "చేనేత యాత్ర" ప్రారంభించనున్నట్లు ఓబీసీ మోర్చా కోనసీమ జిల్లా అధ్యక్షులు పసుపులేటి మహా లక్ష్మణరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ కాజులూరు మండల అధ్యక్షులు జక్క శ్రీనివాస్ అధ్యక్షతన, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సమ్మేళన కార్యక్రమం కాజులూరు గ్రామం పద్మశాలి వీధిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మణరావు, బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు ఈసందర్భంగా పసుపులేటి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "బిసి వృత్తులు - సాంస్కృతిక జీవనం మన ఆత్మాభిమానం" అనే భావనతో పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ బిసి వర్గాలకు మరింత చేరువవుతోందని పేర్కొన్నారు. వారసత్వ వృత్తులు, సాంప్రదాయ కళలు, గ్రామీణ జీవన విధానాలను పరిరక్షిస్తూ, ఆయా వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. మండల ఓబీసీ అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూచేనేత భారతదేశ సంస్కృతికి, స్వదేశీ స్ఫూర్తికి ప్రతీకని. లక్షలాది మంది నేత కార్మికుల జీవనాధారమైన ఈ రంగానికి జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7ను "జాతీయ చేనేత దినోత్సవం"గా నిర్వహిస్తోందని తెలిపారు. 1905 స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రారంభమైన ఈ నిర్ణయం చేనేతకు దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపును తీసుకువచ్చిందని అన్నారు .జాతీయ చేనేత దినోత్సవం ద్వారా చేనేత కార్మికుల ప్రతిభకు జాతీయ గుర్తింపు లభించడంతో పాటు, ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై అవగాహన పెరిగిందని. "ఇండియా హ్యాండ్లూమ్" బ్రాండ్ ప్రారంభించడం ద్వారా నాణ్యమైన భారతీయ చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని. ఈ-కామర్స్ వేదికల ద్వారా దేశ విదేశాల మార్కెట్లకు చేనేత ఉత్పత్తులను చేరవేసే అవకాశాలు విస్తరించాయని అన్నారు . జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి క్లస్టర్ల ఏర్పాటు, డిజైన్ అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఆధునిక మగ్గాలు, వర్క్‌షెడ్లు, ముడిసరుకు సబ్సిడీలు, ప్రత్యక్ష మార్కెటింగ్ అవకాశాలు, ప్రదర్శనలు, హస్తకళల మేళాలు, ముద్ర రుణాలు, బీమా పథకాలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ నేతన్నల జీవనోపాధిని బలోపేతం చేస్తోందని. ఈ చర్యలతో చేనేత రంగానికి కొత్త ఉత్సాహం, మార్కెట్ అవకాశాలు, సామాజిక గౌరవం లభించాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన చేనేత నాయకులు, కార్మికులు కళాకారులతో కలిసి ఈ నెల 5వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో " చేనేత సమ్మేళనం" ను రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించామని. ఈ సమ్మేళనంలో చేనేత రంగ సమస్యలు, అభివృద్ధి అవకాశాలు, సంప్రదాయ చేనేత పరిరక్షణ, మార్కెట్ విస్తరణ, యువతను చేనేత వైపు ఆకర్షించే మార్గాలపై విస్తృతంగా చర్చించామని అన్నారు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చేనేత కళాకారులను వారి నివాసాలకు వెళ్లి కలుసుకుని, వారిని ఘనంగా సత్కరించి, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "వోకల్ ఫర్ లోకల్", "ఖాదీ ఫర్ నేషన్ - ఖాదీ ఫర్ ఫ్యాషన్" పిలుపును ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించామని పేర్కొన్నారు. చేనేత పరిరక్షణను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆదేశాల మేరకు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా " చేనేత యాత్ర " ను చేపట్టనున్నట్లు బిజెపి ఒబిసి మోర్చా ప్రకటించింది. ఈ యాత్రలో చేనేత కుటుంబాల ఇళ్లలో బస చేస్తూ వారి జీవన విధానం, వారసత్వ వృత్తి, నేతన్నల కష్టం, చేనేత వస్త్రాల విశిష్టత, భారతీయ సంస్కృతిలో చేనేత స్థానం వంటి అంశాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేసి సమాజానికి తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాబోయే గాంధీ జయంతి పురస్కరించుకుని ఈ "చేనేత యాత్ర" ను ప్రారంభించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీ.వి.ఎన్. మాధవ్ , బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్ , ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, యువత, జాతీయవాదులు, చేనేత సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని చేనేత పరిరక్షణకు ప్రజా చైతన్యం తీసుకురానున్నారని పేర్కొన్నారు. దేశంలో మొదటి సరిగా అతిపెద్ద చేనేత క్లస్టర్ ధర్మవరంలో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ చేనేతను ప్రోత్సాహిస్తూ నేతన్న సేవలో పథకంతో 25000 అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. చేనేతను కాపాడటం అంటే భారతీయ సంస్కృతిని కాపాడటం. నేతన్నను గౌరవించడం అంటే స్వదేశీ స్ఫూర్తిని గౌరవించడం. ప్రతి కుటుంబం కనీసం ఒక చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేసి మన నేత కార్మికులకు అండగా నిలవాలని భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తోందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి ముషిని ఏడుకొండలు, కాసింహలీ కొండేటి శ్రీనివాసరావు, దేవ్ పట్టాభి, గుర్రాల సత్యనారాయణ ,ఏవి రమణమూర్తి ,కవుల కృష్ణ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిలు మండల కార్యకర్తలు చేనేత కార్మిక కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.